www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శుక్రవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 29, నవంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 180, పేజీలు: 12, వెల: రూ.5/-



## ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

- తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కేఏ పాల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్,నవంబర్ 28(వెలుతురు):** పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్‌లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమై పోతుందని తెలిపారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు... పిటిషన్‌ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

## అక్కడ 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

- చట్టాన్ని రూపొందించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం
- చట్టాన్ని ఆమోదించింది ఆస్ట్రేలియా సెనేట్



**న్యూఢిల్లీ, నవంబర్ 28 (వెలుతురు):** చిన్నపిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ ఆస్ట్రేలియా సెనేట్ గురువారం ఒక చట్టాన్ని ఆమోదించింది, మిగతా..2లో

## యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

- మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే
- వరుసగా రెండు, మూడు స్థానాల్లో హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్




**న్యూఢిల్లీ, నవంబర్ 28(వెలుతురు):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అబ్యర్థుల మిగతా..2లో

## తెలంగాణపై తుఫాన్ ఎఫెక్ట్

- రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!
- పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు



**హైదరాబాద్,నవంబర్ 28(వెలుతురు):** తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ మిగతా..2లో

## మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?



- బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు!
- శివసేనకు 12 మందికి మంత్రి పదవులు
- అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9మంత్రి పదవులు

**ముంబై, నవంబర్ 28 (వెలుతురు):** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించ నున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక ముఖ్యమంత్రితో పాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని మిగతా..2లో



**న్యూఢిల్లీ, వెలుతురు, నవంబర్ 28:**

ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్

## స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి

- ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం
- పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 28 (వెలుతురు):** విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, మిగతా..2లో

## మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

**హైదరాబాద్,నవంబర్ 28(వెలుతురు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్య మంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహా కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

## సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్ల మారాయి..

- బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:** కాంగ్రెస్ ఏలుబడిలో సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభ హాస్టళ్లుగా మారిపోయాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆయన రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు.

హెూం, సోషల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మున్సిపల్ ఇలా ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్నీ సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే ఉంచుకున్నరని అయిన ఫలితం లేకుండా పోయిందని కాసం మండిపడ్డారు. రాష్ట్రంలో పరిపాలన గాలికొదిలేసి మహారాష్ట్ర, ఢిల్లీ పర్యటనలతో టైం వెల్లదీస్తున్నరని విమర్శించారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర మత్తు వదలడం లేదన్నారు, అయిన ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ గురుకుల పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు చనిపోయిన్రు. 23 మంది అభశుభం తెలియని విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డరు. 10 మంది అనుమానాస్పద స్థితిలో మరణించారు. నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో 14 మంది అనారోగ్యంతో చనిపోయిన్రు. ఇలా చెబితే చాలా ఉందని వెంకటేశ్వర్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 886 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయిన్రు. రాష్ట్రంలో 38 గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి సోనియా కుటుంబానికి ఊడిగం చేసుకోవడమే తప్పితే పేద ప్రజల గురించి ఆలోచించే సోయిలేదని కాసం విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయింది. ఇప్పటివరకు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్నీ రేవంత్ రెడ్డి దగ్గరే ఉంచుకున్నరని కాసం విమర్శించారు.

సంక్షేమ హాస్టళ్లలో ప్రతిపక్షాలు కుట్రచేసి పిల్లల్ని చంపేస్తున్నరంటూ మంత్రి సీతక్క మాట్లాడుతున్నరని మండిపడ్డారు. కుట్ర కోణం దాగి ఉందని సీతక్క చెప్పాడని కాసం మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల మీద నెపం నెట్టి రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.



పిల్లలు చనిపోయేంతవరకు వస్తుంటే ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఎక్కడికి పోయింది..? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ చరిత్రలో ఎన్నడు లేనంతగా సీఎం రేవంత్ సొంత జిల్లా నారాయణపేటలోని ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే మూడుసార్లు ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని ఈ సందర్భంగా కాసం గుర్తు చేశారు.

ఫుడ్‌పాయిజన్ ఘటనలో సస్పెండైన నారాయణపేట డీఈవో మహ్మద్ అబ్దుల్ ఘనీకి ప్రభుత్వం వనపర్తి జిల్లా డీఈవోగా అదనపు పోస్టింగ్ ఇచ్చింది. తిరిగి ఒక్కరోజులోనే మళ్లీ నారాయణపేట డీఈవోగా బాధ్యతలు అప్పజెప్పిందని వెంకటేశ్వర్లు వెల్లడించారు. అవినీతి అధికారులకు వత్తాసు పలకడం వెనుక మతలబు ఏంటి..? అని ఆయన ప్రశ్నించారు.

ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు అవస్థలు పడుతుంటే ఆకునూరి మురళి, కోదండరాం వంటి విద్యావేత్తలు ఎందుకు స్పందించడం లేదు..? కనీసం హాస్టళ్లను కూడా సందర్శించడం లేదంటూ ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మాజీ సీఎం కేసీఆర్ మనవడు హిమాన్షుతో గచ్చిబౌలి కేశవనగర్‌లో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్లు కూడా లేవని, సౌకర్యాలు లేవని దత్తత తీసుకుని కోటి రూపాయల నిధులిచ్చి, మొసలి కన్నీరు కార్చిన్రు. మిగతా..2లో

## మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు




- ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17.50 కోట్లు కేటాయింపుకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**హైదరాబాద్,నవంబర్ 28(వెలుతురు):** మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందించనుంది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. మిగతా..2లో

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..

- ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?
- కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్



**హైదరాబాద్,నవంబర్ 28 (వెలుతురు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు మిగతా..2లో



## జార్ఖండ్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

- 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం

**రాంచి,నవంబర్ 28 (వెలుతురు):** జార్ఖండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగాహేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగో సారి. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో మిగతా..2లో



మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆ మహానీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర సీనియర్ నేతలు.

## నేడు దీక్షా దివస్..

- తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు
- అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

**హైదరాబాద్,నవంబర్ 28 (వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె మిగతా..2లో

## స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసు కుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్టు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### అక్కడ 16 ఏళ్లలోపు పిల్లలకు
## సోషల్ మీడియా నిషేధం

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచంలో ఇటువంటి చట్టాన్ని కలిగి ఉన్న మొదటి దేశంగా నిలిచింది. ఆస్ట్రేలియా సెనేట్ లో ఈ బిల్లుకు 34 ఓట్లు అనుకూలంగా, 19 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. అంతకుముందు ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 102 ఓట్లు, వ్యతిరేకంగా 13 ఓట్లు వచ్చాయి. సెనేట్ లో ప్రతిపక్షాలు చేసిన సవరణలకు సభ ఇంకా ఆమోదం తెలపలేదు. కానీ అవి పాస్ అవుతాయని ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించినందున ఇది లాంఛనప్రాయమేనని తెలుస్తోంది.టిక్ టాక్, ఫేస్ బుక్, స్నాప్ చాట్, రెడ్డిట్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వాడకూడదని ఈ చట్టం నిర్దేశిస్తుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు ఈ వెబ్ సైట్ లలో ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడంలో విఫలమైతే 33 మిలియన్ల అమెరికన్ డాలర్ల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవసీ అడ్వకేట్లు, కొన్ని బాలల హక్కుల సంఘాల నుంచి ఈ నిషేధానికి వ్యతిరేకత ఎదురైనప్పటికీ 77 శాతం మంది ఈ చట్టాన్ని కోరుకున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. దేశంలోని అతిపెద్ద వార్తాపత్రిక ప్రచురణకర్త రూపర్ట్ ముర్డోక్ కు చెందిన న్యూస్ కార్ప్ నేతృత్వంలో ఆస్ట్రేలియా దేశీయ మీడియా "లెట్ దెమ్ బి కిడ్స్ " అనే ప్రచారంతో నిషేధానికి మద్దతు ఇచ్చింది. ఏదేమైనా, ఈ నిషేధం ప్రధాన మిత్రదేశం యునైటెడ్ స్టేట్స్ తో ఆస్ట్రేలియా సంబంధాలను దెబ్బతీస్తుంది, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో ప్రధాన వ్యక్తి అయిన ఎక్స్ యజమాని ఎలాన్ మస్క్ ఈ నెలలో ఒక పోస్ట్ లో "ఆస్ట్రేలియన్లకు ఇంటర్నెట్ అందుబాటును నియంత్రించడానికి ఇది బ్యాక్ డోర్ మార్గంగా అనిపించింది" అని అన్నారు. అయితే యూట్యూబ్ ను స్కూళ్లలో ఉపయోగిస్తున్నందున నిషేధం నుంచి మినహాయించారు. వయోపరిమితి పరిశీలన పూర్తయ్యే వరకు ఈ చట్టాన్ని వాయిదా వేయాలని కంపెనీలు వాదించాయి. "ఇది గుర్రం ముందు బండి" అని డిజిటల్ ఇండస్ట్రీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సునీతా బోస్ అన్నారు. "మా వద్ద బిల్లు ఉంది, కానీ ఈ చట్టానికి లోబడి మొత్తం సేవలు ఉపయోగించాల్సిన సరైన పద్ధతుల గురించి ఆస్ట్రేలియా ప్రభుత్వం నుండి మాకు మార్గదర్శకత్వం లేదు" అని బోస్ అన్నారు.

## యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024కు హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు.యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి. మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్టు చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

## మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

మొదటిపేజీ తరువాయి..

గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

## జార్ఖండ్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

# సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్ల మారాయి..

మొదటిపేజీ తరువాయి..

ఆ ఒక్క స్కూల్ తప్పితే మిగతా స్కూళ్లలో సౌకర్యాలు కల్పించలేదంటూ ఆరోపణలు చేశారు. ఇప్పుడు కేసీఆర్ దారిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నడు అంటూ మండిపడ్డారు

వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతిపై తామెందుకు కారణమంటూ రాష్ట్ర మంత్రులు ఇష్టానుసారంగా మాట్లాడిన్రు. వారికి సిగ్గు లేదా అంటూ మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను గాలికొదిలేసి పాలనను ఆగం చేస్తున్నరు.మరోవైపు ట్విట్టర్ టిల్లు, డ్రామారావు, సైకోరావుగా పేరుతెచ్చుకున్న కేటీఆర్.. ఎప్పుడు ట్విట్టర్ లోనే స్పందిస్తున్నరు. వీరు ఇద్దరు ఇద్దరు గానే ఉన్నారని కాసం హేళన చేశారు. కేవలం మీడియాలో హెడ్ లైన్ల కోసం బిజెపి-కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నయని అపరిపక్వతతో మాట్లాడుతున్నడు కేటీఆర్ అంటూ

కేటీఆర్ మాటలు చూస్తుంటే ఆయనకు మతిభ్రమించినట్లు కనపడుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్లు కూడా కోల్పోవడంతో షాక్ నుంచి తేరుకోలేకపోయిండు వెంకటేశ్వర్లు విమర్శించారు. కాంగ్రెస్ -బీఆర్ఎస్ పార్టీల నాయకులు బయట దూప్ ఫైట్ చేస్తూ.. లోపల కలిసి వ్యాపారులు చేసుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో కేసీఆర్ ఆయన కుటుంబసభ్యులతో కలిసి జనపథ్ కు వెళ్లి సోనియా గాంధీ కాళ్లు పట్టుకున్నారాని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయించి మంత్రి పదవులిచ్చిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే దారిలో పయనిస్తోంది బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తీసుకొని పదవులిస్తోందని కాసం విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లోకి వెళ్లడం కొత్త వ్యవహారమేమీ కాదన్నారు. పరిపాలనలో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలవి ఒకే తీరు ను తలపిస్తున్నాయని విమర్శించారు. ఖమ్మంలో రైతులకు బేడీలేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బేడీలేసి జైలుకు పంపిస్తున్నదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగానే కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో నాసి రకం పురుగుల బియ్యం పెడుతూ విద్యార్థులను అనారోగ్యం పాల్జేస్తున్నరని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ ప్రభుత్వం నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేసి, ఉస్మానియా యూనివర్సిటీని లాకౌట్ చేసి బంధిస్తున్నది. నిరుద్యోగులను అరెస్టులు చేస్తున్నది. అందుకు సజీవ సాక్ష్యం అశోక్ నగర్ వ్యవహారం అని కాసం ఆరోపించారు.

ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్ష పడకుండా కాపాడింది బీఆర్ఎస్ పార్టీ. అందుకు బదులుగా కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ కుటుంబాన్ని రక్షిస్తున్నది.

బీఆర్ఎస్ పాలనలో లక్షకోట్ల అవినీతి జరిగిందని ఢంకా బజాయించి చెప్పి, అవినీతి సొమ్ము కక్కిస్తానని రేవంత్ రెడ్డి మాటలు చెప్పిండు. ఏడాది పాలనలో ఇంతవరకు దోషులెవ్వరినీ జైలుకు పంపించలేదని విమర్శించారు.

కేటీఆర్ 2004లో బీఆర్ఎస్-కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. బహుశా అప్పుడు నువ్వు అమెరికాలో ఉన్నవేమో. అందుకే నీకు తెల్వదేమో..!! చరిత్ర తెలుసుకోవాలన్నారు.

రాష్ట్రపతి ఎన్నికల్లో ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే కాంగ్రెస్-బీఆర్ఎస్‌లు కలిసి వ్యతిరేకిస్తూ ప్రచారం చేశాయని ఆరోపించారు

కాంగ్రెస్ పార్టీ బలపర్చిన రాష్ట్రపతి అభ్యర్థికి యశ్వంత్ సిన్హాకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసిందని తెలిపారు.నాడు ఆర్టికల్ 370 రద్దుని కాంగ్రెస్ వ్యతిరేకిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కశ్మీర్ ప్రత్యేక దేశమంటూ ప్రకటించింది.

### కాంగ్రెస్-బీఆర్ఎస్ పాలన, విధివిధానాలు ఒక్కటే.

దేశహితాన్ని కాంక్షించకుండా సర్జికల్ స్ట్రయిక్ పై సాక్ష్యాలడిగింది కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం స్వచ్ఛమైన, సుపరిపాలన అందిస్తున్నదన్నారు,

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ధరణి పోర్టల్, టీఎస్ పీఎస్సీ నియామకాల్లో అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా, మూసీ, పాలమూరు -రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనాల పెంపు, ధాన్యం కొనుగోళ్లలో అవినీతికి తెరలేపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో కమలం లేదు.. బీఆర్ఎస్ కారు స్టీరింగ్ కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉందన్నారు.కేటీఆర్ ఇప్పటికైనా ఇష్టానుసారంగా కూతలు మానుకోవాలి. లేదంటే ప్రజల్లో కేఏ పాల్ మాదిరిగా కామెడీ పీస్ గా మిగిలిపోకతప్పదని కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై తుఫాన్ ఎఫెక్ట్

మొదటిపేజీ తరువాయి..

అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవు తుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్దిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

# మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?

మొదటిపేజీ తరువాయి..

ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడించారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పనిచేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే, పోరాడే వ్యక్తిని" అని ఆయన అన్నారు. ఏక్ నాథ్ షిండే బుధవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీ , అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. "ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. పాటించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు" అన్నారు.

### మూసీ ప్రాజెక్టుతో
# రియల్ ఎస్టేట్ వ్యాపారం : హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 28 (వెలుతురు): ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు.



కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాస్తవాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

### దిలావర్‌పూర్‌కు వస్తే
## తేల్చుకుందాం రా..

మొదటిపేజీ తరువాయి..

ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

## నేడు దీక్షా దివస్..

మొదటిపేజీ తరువాయి..

గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

### కమలం, కాంగ్రెస్ కలిసి
## పనిచేస్తున్నాయ్

### అరాచకాలపై బీజేపీ నోరు విప్పడం లేదు : కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 28 (వెలుతురు): రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభాయ్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీలకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపోయి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్‌కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటారు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా.. చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది.. జాగ్రత్తగా.. భద్రంగా!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుకు మాతృవియోగం

- సుధీర్ బాబు మాతృ మూర్తి శాంతమ్మ కన్నుమూత
- సుధీర్ బాబు తండ్రి మాజీ ఎంపి గొట్టె భూపతి
- పరామర్శించిన మంత్రి పొన్నం

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:** మాతృవియోగం పొందిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. కాగా మాజీ పార్లమెంటు సభ్యులు గొట్టే భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాతృమూర్తి శాంత మృతి చెందిన విషయం తెలుసుకొని మంత్రి ప్రభాకర్ గురువారం మాజీ పార్లమెంటు సభ్యులు గొట్టే భూపతి, పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు లను కరీంనగర్ లోని వారి స్వగృహంలో పరామర్శించి ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపి శాంతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మంత్రి ప్రభాకర్ కోరారు.



## అంబర్‌పేట్ విద్యుత్ ఏఎల్ఎం వివాహ వేడుకలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగ సంఘనేత చుక్క గిరి

**వెలుతురు, పెద్ద అంబర్‌పేట్, నవంబర్ 28:** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ పరిధిలో విద్యుత్ శాఖలో ఏఎల్ఎంగా పని చేస్తున్న రాధా కృష్ణ వివాహ వేడుకలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయకుడు చుక్క గిరి అలాగే తమ సహ ఉద్యోగి వివాహ వేడుకలో ఇతర విద్యుత్ శాఖ ఉద్యోగులతో కలిసి చుక్క గిరి పాల్గొన్నారు.

## బీజేపీ నాయకత్వంలో త్వరలో నిజమైన అభివృద్ధి చెందనున్న తెలంగాణ రాష్ట్రం

- బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు, నవంబర్ 28:**
కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో బీజేపీ తెలంగాణ ఎంపీ,ఎమ్మెల్యేలు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి తెలంగాణ అభివృద్ధి కోసం చర్చించడం శుభపరిణామం అని తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు.

పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నా తెలంగాణ మీద ఉన్న ప్రత్యేకఅభిమానంతో ప్రధానమంత్రి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్, తెలంగాణ ఎంపీ లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్, ఈటెల రాజేందర్, ధర్మపురి అర వింద్, డీకే అరుణమ్మ, ఎమ్మెల్యే లు కాటేపల్లి వెంకటరమణ రెడ్డి, రాజసింగ్, ఎంఎల్సీ ఎవిఎన్ రెడ్డి తదితర నేతలకు ప్రత్యేకంగా సమయం కేటాయించడం,అలానే బీజేపీ ప్రజాప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి కోసం చర్చించడం మోడీ గారికి తెలంగాణ ప్రజల పట్ల ఉన్న అభిమానం కి నిదర్శనం అని అన్నారు

గత కెసిఆర్ పాలన,నేటి కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విముఖంగా ఉన్నారు అని,ప్రజల చూపు ఇప్పుడు బీజేపీ పైన ఉంది అని,అత్యంత నిబద్ధత కలిగిన తెలంగాణ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలంతా కష్టపడి బీజేపీ ని తెలంగాణ లో అధికారం లోకి తీసుకుని రావాలి అని మోడీ గారు చెప్పడం అంతా గమనించాలి అని బాల్ రెడ్డి కోరారు.

బీజేపీ కేంద్ర ఉపాధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి డికే అరుణమ్మ రాష్ట్రంలో రైతులపై, ఆదివాసీలపై,అణగారిన ప్రజలపై రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న దమనకాండను ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని, దీని పైన ప్రధానమంత్రి రైతుల పట్ల,గిరిజనుల పట్ల తన సానుభూతి వ్యక్తం చేయడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.





మహారాష్ట్రలో అత్యంత ఘన విజయం,తెలంగాణలో కిషన్ రెడ్డి గారి నాయకత్వం లో ప్రజాసమస్యల మీద పోరాటం,రికార్డ్ స్థాయి లో బీజేపీ సభ్యత్వ నమోదు కొనసాగుతూ ఉండడం లాంటి

పరిణామాలు చూస్తుంటే త్వరలోనే కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా చెప్పిన పేలని బాంబులలా కాకుండా, అసలైన నాటు బాంబులు వరుసగా కాంగ్రెస్ ప్రభుత్వం పైన,వారి అప్రజాస్వామిక విధానాల పైన పడటం ఖాయమని అనిపిస్తోంది అని,ఈ కాంగ్రెస్ పార్టీ కబంధ హస్తాల లోంచి తెలంగాణ ప్రజలు విముక్తి చెంది అభివృద్ధి చూడడం తథ్యం అని బాల్ రెడ్డి ప్రకటించారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:**
యావత్ దేశానికి మార్గాన్ని నిర్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించుకున్నారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ .జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి .ఇతర అధికారులు, ఎన్యుమరేటర్లు, సిబ్బందితో కూడిన సర్వే బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సర్వే బృందం తో సర్వే పురోగతి వివరాలను, సర్వేలో పాల్గొన్న ప్రజల స్పందన గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు,వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా సర్వేలో వివరాలు నమోదు చేసుకునేలా



చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.






## డిసెంబర్ 2 నుంచి 15 వరకు కుష్టి వ్యాధి పరీక్షలు

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వెంకటేశ్వర్ రావు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, నవంబర్ 28:**
సరూర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమం, ఎల్సీడీసీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు, మండల వైద్యాధికారులు సిబ్బందికి శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం డిసెంబర్ నెల 2 వ తేది నుండి 15 వ తేదీ వరకు జరుగుతుందని, ఈ రోజులలో ఆశ కార్యకర్తలు ఉదయం ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి అందరిని లేప్రోసి వ్యాధి లక్షణాలకోసం పరీక్షలు చేస్తారని చెప్పారు. అనుమానం ఉన్నవారిని దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని చెప్పారు. ప్రతీ ఒక్కరు అంకిత భావంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, డా. పాపా రావు మాట్లాడుతూ, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిపించారు. జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమంలో ప్రతీ రోజు, సర్వే చేసే విధానం, రిపోర్టు తయారు చేసే పద్ధతి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రోగ్రాం అధికారులు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, వైద్యాధికారులు లేప్రోసి సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది, పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం
ప్రజల ప్రేమ అనురాగాలు అలానే ఉండే విధంగా , కలిసి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వచ్చే వర్షాకాలం లోపల చేగొమ్మ గ్రామంలో ఉన్న అన్ని మౌలిక సదుపాయాల పనులు చేపడతామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని అభివృద్ధి పనులు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.అలానే స్థానికంగా గ్రామ ప్రజలు అడిగిన మరికొన్ని కొత్త రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం - కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు. ప్రజా ప్రతినిధులు. అదికారులు తదితరులు పాల్గొన్నారు,



# సంపాదకీయం

## బంగ్లాదేశ్‌లో మైనార్టీలను తరిమివేసే విద్వేష క్రీడ!

ఈ ఏడాది జులైలో ప్రధాని షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన నాటి నుంచి బంగ్లాదేశ్‌లోని హిందూ మైనార్టీలు లక్ష్యంగా తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. హసీనాను దించివేసే క్రమంలో మొదలైన అల్లర్లు, దారుణాలు పెరుగుతున్నాయే కానీ తగ్గ లేదు. హిందవులు లక్ష్యంగా ఈ అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీల దుస్థితికి తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్నిఅవమానించారంటూ దేశద్రోహ నేరం మోపారు. ఆయనను అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా కస్టడీకి పంపారు. అంతేకాదు, అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం(ఇస్కాన్)పై నిషేధం విధించనున్నట్లు బంగ్లా సర్కార్ ప్రకటించింది. ప్రస్తుతం ఆ పక్రియ కొనసాగుతోందని అటార్నీ జనరల్(ఏజీ) వెల్లడించారు. ప్రభుత్వం ఇస్కాన్ ని మత సంస్థగా పేర్కొంది. చిన్మయ్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన తీవ్ర దుమారం రేపుతోంది. ఇస్లాం అధికారిక మతమైనా, లౌకికవాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం ఎప్పుడో మానేసింది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ అభివర్ణించడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం బుద్ధిలేని పని. మరోవైపు, చిన్మయ్ అరెస్టును భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్‌ను తలపిస్తోందని అధికార బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. రస్తుతం బంగ్లాదేశ్‌లోభారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచే కార్యక్రమం నడుస్తోంది. తీవ్రవాద శక్తులను ప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచక రాజ్యంగా మారుస్తున్నా యన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకు కారణమని చెప్పాలి. హిందూ, బౌద్ధ దేవాలయాలపై దాడులు తరచూ జరుగుతున్నాయి. దేశంలో ఏదో ఒక చోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా రాజీనామా అనంతరం.. గతంలో నిషేధానికి గురైన 'బంగ్లాదేశ్ జమాతే ఇస్లామి' వంటి తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ




శూన్యత ఏర్పడింది. అదే సమయంలో తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిలో విదేశీ జోక్యం ఉందనే వారి వాదనను కొట్టిపారేయలేము. ఢాకాలోని పాక్ రాయబార సంస్థ ముందు చోటుచేసుకుంటున్న కార్యకలాపాలు ఇందుకు ఉదాహరణ. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందనేది బహిరంగ రహస్యం. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే కుట్ర దీని వెనక ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామి ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు, పార్లమెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది. మరోవైపు, జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఆఫ్గనిస్తాన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా ? పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ది పొందాలని అమెరికా భావించింది. హసీనా సర్కార్ అందుకు ఒప్పుకోకపోవటంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలవడం బంగ్లాకు చెడు పరిణాయం. మధ్యంతర సర్కార్ సారథి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్‌కు ట్రంప్ ద్వేషి గా పేరుంది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారనే వాదన కూడా ఉంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతానికి పడిపోయారనే వాస్తవం అక్కడ జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. ప్రాణ భయంతో బతుకుతున్నఅక్కడి హిందువులను కాపాడేందుకు భారత ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరించాల్సివుంది. కేవలం మాటలకు పరిమితం కాకుండా చేయగలిగినదంతా చేయాలి. యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి.

## మంచు మాటున మహా కాలుష్యం

ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం. మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.



దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

## ధనిక దేశాల దురాశ...

# మొక్కుబడిగా 'కాప్' సదస్సులు

ప్రపంచ వాతావరణ సదస్సు కాప్-29 అజర్ బైజాన్‌లోని బాకులో జరిగింది. నవంబర్ 11-22 మధ్య జరగాల్సిన ఈ సదస్సును అంతర్గత విభేదాలు, వాగ్వివాదాల వల్ల రెండు రోజులు పొడిగించారు. అయినా వాతావరణ మార్పులను సమష్టిగా ఎదుర్కోవాలన్న లక్ష్యం నీరుగారిపోయిందని వర్ధమాన దేశాలు నిరసిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్ అనేది, ఇంకేమాత్రమూ శీతల దేశాల శాస్త్రీయ చర్చలకో, ఎవరో కొందరు ÷-లకైమెట్ శాస్త్రవేత్తల హెచ్చరికలకో పరిమితమైనది కాదు. ఆ ఫలితాలను ఇప్పుడు స్వయానా అనుభవిస్తున్నాం. ఉత్తర భారతం లోనే కాదు, యూరోప్‌లో కూడా ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతున్నాయి. భూ ష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ తగ్గించాలనే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలను, 20 ఏళ్లకు లెక్కించి చెప్పాలనే సాంకేతిక కారణం పక్కన పెడితే, ఇప్పటికే 1.5 డిగ్రీల మార్కును దాటేశాము. వాతావరణ మార్పుల తీవ్రత వల్ల చాలా ప్రాంతాలు నివాసయోగం కాకుండా పోతున్నాయి. వాతావరణ విపరీతాల వల్ల దిగువ ప్రాంతాలే కాక, అన్ని ప్రాంతాలకూ తీవ్రమైన నష్టం జరుగుతోంది. చరిత్రలో ఒక లక్షా 25 వేల సంవత్సరాలకు ముందు మనుషులు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఆఫ్రికాను వదిలి యురేషియాకు పోతున్న సందర్భం అది. ఇప్పుడు మళ్లీ ఈ వాతావరణ అస్థిరతలు ఎక్కడికి దారితీస్తాయో, అర్థం కాని పరిస్థితి ఉంది. ధనిక దేశాలు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను దీర్ఘకాలంగా వాడుతున్నాయి. ఇది భూగోళం వేడెక్కడానికి కారణమవుతోంది. దీనివల్ల సముద్రాలు పొంగి ద్వీపదేశాలు ముంపునకు గురవుతున్నాయి. అవి క్రమంగా అదృశ్యమయ్యే ప్రమాదముంది. వాతావరణ మార్పులు తెచ్చిపెడుతున్న వరదలు, తుపానులు, అనావృష్టి వంటివి పేద దేశాలను ఎక్కువగా నష్టపరుస్తున్నాయి. ఈ నష్టాలకు పరిహార నిధిని ఏర్పాటు చేస్తారనీ, దాని పరిమాణాన్ని కాప్-29లో నిర్ణయిస్తారని ఆశించారు. భూతాపానికి దారితీస్తున్న కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కొత్త మార్గాలను గుర్తిస్తారనీ భావించారు. భూఉష్ణోగ్రత పెరుగుదల 2030కల్లా 1.5డిగ్రీల సెల్సియస్ ను చేరుకుని, ఆపైన మించిపోవచ్చని ఐరాస అనుబంధ సంస్థ యూఎన్‌ఈపీ తాజా నివేదిక హెచ్చరించింది, దీన్ని నివారించడానికి కాప్-29 దిశానిర్దేశర చేస్తుందని అందరూ విశ్వసించారు. వాతావరణ మార్పుల నిరోధానికి గతంలో క్యోటో, పారిస్, గ్లాస్గో, దుబాయ్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాల అమలుకు కాప్-29 గట్టి చర్యలు తీసుకొంటుందనీ భావించారు. భూతాపానికి బాధ్యులైన సంపన్న దేశాలు మరింత ఎక్కువ బాధ్యత తీసుకుని శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించాలనే డిమాండ్ ఉంది. వాతావరణ మార్పుల వల్ల నష్టపోతున్న తమకు భారీగా ఆర్థిక సాయం చేయాలనీ పేద దేశాలు కోరుతున్నాయి. ఇందుకోసం కాప్-29 సదస్సులో ఎక్కువ నిధులిస్తూ నూతన సమష్టి పరిమాణాత్మక లక్ష్యాల నిర్దేశర జరుగుతుందని ఆశించారు. తీరా కేటాయింపులను చూసి వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. తీవ్ర నిరసననూ తెలిపాయి. సంపన్న దేశాలు తమ కష్టనష్టాలను పట్టించుకోకుండా తోచినంత విదిలిస్తున్నాయని అవి మండిపడుతున్నాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక సాయం అవసరమని పేద దేశాలు స్పష్టంచేస్తున్నాయి. కానీ, కాప్-29లో ధనిక దేశాలు 30 వేల కోట్ల డాలర్లతో సరిపెట్టాయి. అది కూడా 2035 నుంచి అందిస్తామని మెలిక పెట్టాయి. ఇది అరకొర మొత్తమేనని




భారత్ సైతం గట్టిగా నిరసించింది. నైజీరియా, క్యూబా, బొలీవియా, చిన్న ద్వీప రాజ్యాల సంఘం, ఆఫ్రికా గ్రూపు, అల్పాదాయ దేశాల సంఘం కూడా నిరసన గళం విప్పాయి. సంపన్న రాజ్యమైన కెనడా కూడా పేద దేశాలతో గొంతు కలపడం విశేషం. వాతావరణ ÷నాన్స్ సమస్య ఇకముందూ రగులుతూనే ఉండే అవకాశం కనిపిస్తోంది. సంపన్న దేశాలు 2020 నుంచి వాతావరణ ÷నాన్స్ కింద ఏటా 10 వేల కోట్ల డాలర్లు ఇస్తామని వాగ్దానం చేశాయి. 2022లో సదరు లక్ష్యాన్ని అందుకున్న ఆ దేశాలు 2025 వరకు దీన్ని కొనసాగిస్తామన్నాయి. ఇప్పుడు తమ సాయాన్ని 30వేల కోట్ల డాలర్లకు పెంచుతున్నామనీ,అదీ ఉదారంగా ఇస్తున్నదేనని వాదిస్తున్నాయి. వాస్తవానికి 2030కల్లా 50వేల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని అవి మొదట్లో ప్రతిపాదించాయి. అది చివరికి 30వేల కోట్ల డాలర్లకు తగ్గింది. వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే కాప్-30 సభలో వార్షిక వాతావరణ ÷నాన్స్‌ను 1.3లక్షల కోట్ల డాలర్లకు పెంచే విషయం పరిశీలిస్తామన్న మాటతో సరిపెట్టేశారు. వాతావరణ వైపరీత్యాలతో 2049 నాటికి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఏటా 19 నుంచి 59 లక్షల కోట్ల డాలర్ల మేర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు మాసాల్లో కేవలం రెండు తుపాన్లతో అమెరికాకు 10వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. 2023లో చైనా ప్రకృతి ఉత్పాతాలతో 4200 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. పేద దేశాల సంగతి చెప్పనవసరమే లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పేద దేశాలకు ఆర్థిక సాయం కోసం 72 కోట్ల డాలర్లతో నష్టనివారణ నిధిని ఏర్పాటు చేయాలని కాప్-29 నిశ్చయించింది. ఇది ఏ మూలకూ సరిపోదు. అమెరికా 1.75 కోట్ల డాలర్లను నిధికి అందిస్తానని వాగ్దానం చేసింది. అయితే,

వాతావరణ మార్పులు బూటకమని వాదించే ట్రంప్ ప్రభుత్వం రానుంది. దీంతో ఆ కొద్ది సాయమైనా అందేది అనుమానమే. ప్రపంచంలో పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి సామర్థ్యాన్ని 2030కల్లా మూడు రెట్లు పెంచాలనేది కాప్-29 లక్ష్యం. కానీ, శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యేక తీర్మానం చేయకపోవడం గమనార్హం. దీనివల్ల సంపన్న దేశాలు బొగ్గు, చమురును యథేచ్ఛగా వినియోగిస్తాయనే ఆందోళన వ్యక్తమైంది. వాతావరణ మార్పుల నిరోధానికి సంపన్న, వర్ధమాన దేశాలు ఒక్కతాటిపై నడవడం తప్పనిసరి.

ఈ విషయంలో ఏకాభిప్రాయం లోపించడం కాప్-29లో స్పష్టంగా కనిపించింది. ఇక, ఇప్పుడు భూగోళం ఒక ప్రమాదపు అంచున ఉంది. ఇక వెనక్కు తీసుకోలేనంతగా వాతావరణ మార్పులు జరుగు తున్నాయి. ఇది ఇక ఒక్క ధనిక దేశాల సమస్య మాత్రమే కాదు. అయితే వారి దృష్టి అంతా ఇప్పుడు ఉక్రెయిన్‌లో రష్యాను ఏ విధంగా సైనికంగా ఓడించాలి, చైనాను ఆర్థికంగా ఎట్లా చుట్టుముట్టాలి అనేదే. పాలస్తీనాలో మానవ హననం జరిగినా సరే. చమురు సమృద్ధిగా వున్న పశ్చిమాసియాను లొంగదీసుకోవడానికి ఇజ్రాయిల్‌ను ప్రయోగించడం,మిగిలిన ప్రపంచంపై ఆధిపత్యం చలాయించడం ఎలా? అన్నదే వారి ఆసక్తి.ఇదే వారి సూత్ర బద్ధత (రూల్ బేస్డ్ ఆర్డర్). జి7 దేశాలు, ప్రకృతి నియమాలకే కాదు. ఇతర దేశాలకు కూడా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. తమ పెత్తనాన్ని నిలుపు కోవడానికి గుప్పెడన్ని ధనిక దేశాలు అందరి భవిష్యత్తును ఫణంగా పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక మెరుగైన ప్రపంచాన్ని ఏ విధంగా నిర్మించుకోవాలనేది పెద్ద సవాలు.

# ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. వాటిని అమలు చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించే పనిలో ఉంది. అయితే అంతకంటే ముందు ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు సర్కారు ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, లబ్ది పొందుతున్న వారికి కొత్త కండీషన్ పెట్టింది. ఇకపై రాష్ట్రంలో స్టూడెంట్స్‌కి ఫీజ్ రీయింబర్స్‌మెంట్, గృహిణులకు దీపం-2 పథకం వర్తింపజేయాలన్నా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వాళ్లలో రేషన్ కార్డులు లేని వారికి సంక్రాంతిలోగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లుగా తెలుగుదేశం పార్టీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే దానికి సంబంధించి ఎవరు అర్హులు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం. అందుకే




ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ఫించన్ తీసుకునే వాళ్ల దగ్గర నుంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విద్యార్థులు, దీపం-2 పథకం లబ్దిదారులు తప్పని సరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి కావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. ఏపీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్రాంతి లోపు రేషన్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా టీడీపీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. అర్హులైన వారు డిసెంబర్ 2 నుంచి 28వ తేది వరకు అప్లై చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయనుంది. ఇప్పటి వరకు రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం వెనుక అర్థం ఏమిటంటే గతంలో సీఎంలుగా పని చేసిన వారి ఫోటోలను తొలగించి ..ఏపీ ప్రభుత్వ గుర్తింపు ఫోటోతో కార్డుల్లో కొత్తగా చేరిన సభ్యులు, లేదంటే లేని వ్యక్తుల పేర్లను తొలగించి అప్‌డేట్ చేయనుంది.

# ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు.ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన ÷టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు.అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బుల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది.



అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది. అవకాశంగా మారింది.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా మద్దతుతో లెబనాన్‌లో స్వేచ్ఛగా సైనిక చర్య తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని నెతన్యాహు అన్నారు. ' ఒప్పందాన్ని ఉల్లంఘించి, హిజ్బొల్లా ఆయుధాలు పొందడానికి ప్రయత్నిస్తే.. మేం దాడి చేస్తాం. సరిహద్దుల్లో ఉగ్రవాద కేంద్రాలను పునర్నిర్మిస్తే దాడులు చేస్తాం. అది రాకెట్లను ప్రయోగించినా, సొరంగాలు తవ్వినా, రాకెట్లతో ట్రక్కులను తీసుకువచ్చినా దాడి చేస్తాం' అని ఆయన అన్నారు. 'హిజ్బొల్లా లేదా మరెవరైనా ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్‌కు ముప్పు తలబెడితే అంతర్జాతీయ చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది' అని బైడెన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఈ ఒప్పందం లెబనాన్ సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుందని కూడా ఆయన అన్నారు.

# నా కుమారుడిని కాపాడండి

**లివర్ వ్యాధితో బాధపడుతున్న రితిక్**

**కుమారుడి కోసం తల్లిదండ్రుల ఆరాటం**

**ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి**



**వెలుతురు, హిమాయత్ నగర్:** షుగర్ లివర్ వ్యాధితో బాధపడుతున్న తమ బిడ్డ ప్రాణాలను కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించిన బాధితులు ఈమేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బాబా పూర్ గ్రామాని కి చెందిన బాధితుని తల్లి అనూష మాట్లాడుతూ తన కుమారుడు రితిక్ రెండుసంవత్సరాల వయసులో ఉన్నప్పుడే అధిక షుగర్ వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు షుగర్ వ్యాధికి చికిత్స అందిస్తుండగానే లివర్ సమస్యకు గురికావడం జరిగిందన్నారు దీంతో గత5 సంవత్సరాలుగా అపోలో అసుపత్రి ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలోజిలో చికిత్స అందిస్తున్నామన్నారు నిత్యం ఇన్సులిన్ ఇంజక్షన్లు మందులు వాడటం జరుగుతుందన్నారు దీనికి గాను ప్రతినెలా పరీక్షలు ఇన్సులిన్ ఇంజక్షన్లు మందుల కు18 వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు ఇప్పటి వరకు తమ దగ్గర ఉన్న ఇంటిని కూడా అమ్ము కొని చికిత్సకు వెచ్చించామన్నారు బాధితుడు రితిక్ తండ్రి ఆటో డ్రైవర్ అని ప్రస్తుతం తమ అబ్బాయికి వైద్యానికి అయ్యే వ్యయాన్ని భరించే స్థితిలో లేమన్నారు తమకున్న ముగ్గురు పిల్లలలో మొదటి అబ్బాయి రితిక్‌ను కాపాడుకోవడానికి వైద్యానికి అయ్యే వ్యయం తమ శక్తికి మించి పోయిందన్నారు పేదలమైన తమ అబ్బాయికి అయ్యేవైద్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. లేదంటే నెలకు వైద్య ఖర్చులకు గాని ఆర్థిక సహాయాన్ని అందించాలని వేడుకున్నారు పెద్దమనుసున్న దాతలు ఎవరైనా వైద్యఖర్చులకు సహాయంచేయాలన్నారు 9652335696 గూగుల్ పే/ ఫోన్ పే ద్వారా సహాయం అందించాలని వేడుకున్నారు.

## మహబూబ్ నగర్ రైతు సమ్మేళనంలో
# మండల రైతులు పాల్గొనాలి

**- అబ్దుల్లా పూర్‌మెట్ మండల వ్యవసాయాధికారి**

**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, నవంబర్ 28:**
అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని రైతులు శుక్రవారం నాడు మహబూబ్ నగర్ లో జరిగే రైతుల సమ్మేళనం ప్రజా వారోత్సవాలు కార్య క్రమంలో పాల్గొనాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పల్లవి ఒక ప్రకటనలో కోరారు. రైతు సమ్మేళనం కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు పరిధిలోనిఅన్నిగ్రామాలరైతులందరరు పాల్గొనవలసిందిగా ఆమె కోరారు.మండల రైతులు ఉదయము 6 గంటలకు బండ రావిరాల గ్రామం నుండి బస్సు బయలుదేరుతుందని అలాగే అబ్దుల్లాపూర్ మెట్టు రామోజీ ఫిలిం సిటీ దగ్గర మరియు తుర్కయంజాల్ దగ్గర బస్సు ఎక్కుటకు రైతులందరూ రావాల్సిందిగా కోరారు.ఈ రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రైతులకు వ్యవసాయ అధికారి పల్లవి విజ్ఞప్తి చేశారు. రైతులు తమను సంప్రదించేందుకు మండల వ్యవసాయ అధికారి సెల్ నెంబర్9652674325ను సంప్రదించాలని ప్రకటనలో సూచించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**- ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి**

**ఎల్.బి.నగర్, నవంబర్ 28, (వెలుతురు):**
మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం నాడు ఎల్.బి.నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. ఆయన భారతదేశంలో కుల



వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది మంది ప్రజానీకంకోసం,పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారు అని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వురు రాజకీయ నాయకులు. దళిత నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ మార్పుకు కృషి చేసిన మహనీయుడు
# మహాత్మ జ్యోతిరావు పూలే

**- మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి**

**రామన్నపేట, వెలుతురు న్యూస్,నవంబర్ 28:** మహాత్మా పూలే సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా సమాజ మార్పుకు కోసం కృషి చేసిన మహనీయుడని యం.పీ.పీ యస్ . కక్కిరేణి పాఠశాల ఉపాధ్యాయులు జి.గణేష్ అన్నారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో మహాత్మ జ్యోతి రావు పూలే





134 వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాలికల విద్య అభివృద్ధి కోసం, నిరంతరం కృషి చేసిన, గొప్ప విద్యావేత్త అని మహనీయులు, చిరస్మరణీయులని మహోన్నతుల ఆశయల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ.గోపాల్ రెడ్డి, కె.కృష్ణ , యం.స్వర్ణలత సామాజిక కార్యకర్త వేముల సైదులు ధనలక్ష్మి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భాను శ్రీ , జయలక్ష్మి , అక్షిత జేశ్విక శివ మనోజ్ వర్షిత్, మణికంఠ లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద రైతును
# ప్రభుత్వ ఉద్యోగిగా రికార్డ్ సృష్టించిన అధికారులు

- **పింఛన్ రాక అవస్థలు పడుతున్న సత్యనారాయణ**
- **అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని ఆవేదన**
- **పింఛన్ ఇప్పిస్తానన్న కేఎల్ ఆర్**

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:**
ప్రజా సమస్యలు పట్టించుకోని పాలక అధికారులు ఓ నిరుపేద రైతును ప్రభుత్వ ఉద్యోగిగా రికార్డ్ లో చూపి నిరుపేదకు పెన్షన్ ఇవ్వకుండా ఆపిన అధికారులు.ఈ విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె. లక్ష్మా రెడ్డి అధికారులతో మాట్లాడి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను కోరారు. కాగా గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్ద కాలం విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందుకూరు మండలం జెన్నాయిగూడ రైతు



సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కేఎల్ ఆర్ కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని రైతు సత్యనారాయణ వాపోయారు.

దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన ఉద్యోగి స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా



పేరు నమోదు చేయించాలని సిబ్బందిని లక్ష్మా రెడ్డి కోరారు. కాగా ఎప్పుడైనా అ రైతు కు పింఛన్ మంజూరు అవుతుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## అణగారిన వర్గాల జీవితాల్లో
# వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిబాపూలే

**మహాత్మ జ్యోతిబాపూలేకి భారతరత్న అవార్డు ఇవ్వాలి : జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 28:**
సామాజిక సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల బాంధవుడు మహాత్మా జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని పూలే అంబేద్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ అంటరానితనం,కుల వివక్షతకు వ్యతిరేకంగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని మహిళల విద్య కోసం,అక్షరమే ఆయుధంగా చేసుకుని తన భార్య ను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది అనేక పాఠశాలలు నెలకొల్పి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు అని అయన త్యాగాన్ని కొనియాడారు. ఆయన స్మారకార్థం నెక్లెస్ రోడ్‌లో ఐదు ఎక రాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలని అంతేకాకుండా పూలే బలహీన వర్గాలకు చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శేఖర్ మాదిగ,



జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ, ప్రణయ్, భారీఅశోక్, శాగంటి రాజేష్ ,హరినాథ్, దూడపాక సురేష్, శాంతి కుమార్, వేదాంత్ మౌర్య, మంద రాజు మాదిగ, మామిడాల రవికుమార్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కొల్చారం వీరభద్రాలయాన్ని దర్శించుకున్న మెదక్ మున్సిపల్ చైర్మన్

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 28:**
మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ గురువారం మండల కేంద్రమైన కొల్చారం లోని పురాతన వీరభద్ర ఆలయాన్ని దర్శించారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా కొల్చారంలోని వీరభద్ర ఆలయాన్ని దర్శించుకుని మొక్కు చెల్లించుకోవాలనుకున్నానని, ఇప్పటికీ తన కోరిక తీరింది అన్నారు. ఆలయ నిర్మాణం, భద్రకాళి వీరభద్ర స్వాములను చెక్కబడిన శిల్పకళ నైపుణ్యం అద్భుతమైనదని, విగ్రహాలను చూస్తుంటే స్థానికులు చెప్పిన దానికన్నా వందల ఏళ్ల పురాతనమైనవిగా తోస్తుందన్నారు. ఇక్కడికి రావడంతన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. తన కోరిక నెరవేరాలని స్వామివారిని మొక్కు కున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన



వంతు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. పునర్దర్శనం చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్, గ్రామ పెద్దలు జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), ఆలయ కమిటీ అధ్యక్షులు రాగల ఆనంద్ లు మాట్లాడుతూ చంద్రపాల్ సామాజిక సేవా దృక్పథం ఉన్నవారని కొనియాడారు. గతంలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ చైర్మన్గా పనిచేశారన్నారు. అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దల సమక్షంలో చంద్రపాల్ను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరయ్య, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, నాయకులు జూలకంటి సంగమేశ్వర్, ముత్యం ప్రవీణ్ కుమార్, ఎండుగుల కృష్ణ, బొజ్జ వెంకటరమణ, ఆరుగొండ అశోక్, ముత్యం రఘు, శ్రీనివాస్, కమ్మరి దశరథం, రేగళ్ల శ్రీనివాస్, ప్రేమ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ర్యాగల్ల ఆనంద్ ఇతర భక్తులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరికి పయనమైన అయ్యప్ప స్వాములు

**కూకట్‌పల్లి, నవంబర్ 28 వెలుతురు:**
నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదేరారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమల యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వాములు ముందుగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప





మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఇరుముడి కట్టుకున్న మలాదారుణదీక్ష స్వాములు గురు స్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నిధానం స్వాములు శ్రీధర్ గురుస్వామి, శ్రీకాంత్ గద స్వామి, కన్నె స్వాములు మల్లేష్ స్వామి, అనిల్ కుమార్ స్వామి లు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ... ముందుకుసాగారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఇరుముడి కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వీరికి భక్తులు, మహిళలు, బంధువులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.



# పూలే ఆశయ సాధనం కోసం పనిచేయాలి

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**

**కూకట్‌పల్లి, నవంబర్ 28 వెలుతురు:** బడుగు బలహీన అణగారిన వర్గాల కోసం మహిళా, విద్య అభ్యున్నతి కోసం కృషిచేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని రిక్షా పుల్లర్స్ కాలనీలో గల పూలే విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, దిగువ కులాల సమాన హక్కుల కొరకు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్య కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. భారత దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను జ్యోతిరావు పూలే దంపతులు ప్రారంభించారని పేర్కొన్నారు. నేటితరం జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు ,మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, ప్రవీణ్, విక్రమ్, కిరణ్, విద్యాసాగర్, రవీందర్రావు, బాబు, రవి, శ్రీనివాస్, బద్రి, లడ్డు, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి..

**కూకట్‌పల్లి, నవంబర్ 28 వెలుతురు:**
బీరం ఇంద్రారెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ మండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డి నరేన్ గార్డెన్ లోని వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు, మేకల మైకెల్, లక్ష్మీనారాయణ, రాజా ముదిరాజ్,కొమ్ము బాబురావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మదనాపూర్ గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ దృష్టి సారించాలి : బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి వెలుతురు నవంబర్ 28:**
మదనాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గురువారం మదనాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్ మరియు విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారిని కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్ మరియు కాస్మొటిక్ ఛార్జీలు 40% పెంచిందన్నారు.

ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే... కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.

స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ గారిని కోరారు.



ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారంలో ఒకరోజు గురుకుల,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే నిద్రించే కార్యక్రమం చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,అంజన్న యాదవ్, గంధం నాగరాజు, శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల వారికి వరం లాంటిది పీఎంవిశ్వకర్మ యోజన

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 28:**
దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని డాటా ప్రో శిక్షణ కేంద్ర నిర్వాహకులు అన్నారు. కరీంనగర్ పట్టణ ఏడో డివిజన్ బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో గురువారం రోజున విశ్వకర్మ యోజన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న దాటా ప్రో మేనేజర్ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకంతో అనేక ఉన్నాయన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.

చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్‌తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసే వారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు,



తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైన్లకు రోజువారి రూ.500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్‌తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని



వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్ పథకాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

## లైబ్రరీ ఆటో మేషన్‌తో విద్యార్థులకు సత్వర సమాచార సేవలు

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 28:**
విద్యార్థులకు మెరుగైన సత్వర సమాచార సేవలు అందించుటకు లైబ్రరీ ఆటోమేషన్ ఎంతగానో ఉపయోగ పడుతుందని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా అన్నారు. గురువారం కళాశాల లైబ్రరీలో ఆటోమేషన్ సేవలలో మొదటి దశ ఐన పుస్తకాలకు బార్ కోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్వరలోనే 'సాఫ్ట్వేర్ అఫ్ యూనివర్సిటీ లైబ్రరీస్' (సోల్ 3.0) సహాయముతో పూర్తి స్థాయిలో లైబ్రరీ ఆటోమేషన్ సేవలు అందుబాటులోకి తెస్తామని, లోకల్ హొస్ట్ ద్వారా లైబ్రరీలో ఉన్న ప్రింట్ అండ్ ఇ రిసోర్సెస్ గురించి మొబైల్, డెస్కాప్ లేదా లాప్టాప్ ద్వారా తక్షణము తెలుసుకొవచ్చని తెలుపుతూ, విద్యార్థులకు, అధ్యాపకులకు దీని ద్వారా ఎంతో సమయము సేవ్ ఆవతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొదటగా బార్ కోడ్ జెనెరేట్ చేసి పుస్తకాలకు అంటిచారు.

అనంతరం అధ్యాపకులకు మరియు కొంత మంది విద్యార్థులకు బార్ కోడెడ్ ఐ. డి అందించారు. ఈనాటి కార్యక్రమములో






లైబ్రేరియన్ డాక్టర్ పల్లెర్ల శంకరయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ పి. సవిత, డాక్టర్ శారద, ఎన్ సి సి లెఫ్టనెంట్ బి.తిరుపతి, డాక్టర్ నరేష్, డాక్టర్ సురేష్, ఆంజనేయులు, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కిరణ్మయి, జేకేసీ మెంటార్ ఉష రాణి, జాలజ, గురుమూర్తి , ఎం ఏ సేకుర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సేఫ్టీ ఆఫీసర్‌ని సన్మానించిన ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగస్తుల సంఘం...

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ -28:**
11ఇంక్లైన్ గని సేఫ్టీ ఆఫీసర్ జి మహేష్ ని సన్మానించిన ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగస్తుల సంఘం ఫీట్ సెక్రెటరీ మహంకాళి హేమంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలలో భాగంగా సి ఎం-2 ఇంచార్జి టూ,ఎస్ ఓ, గా బాధ్యతలు స్వీకరించిన జి మహేష్ ని ఘనంగా సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ, కార్మికుల సమస్యలపై, గని ఆవరణలో గల అంబేద్కర్ గార్డెన్ పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గని ఫిట్ కమిటీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మాదాసు శ్రావణ్ సలహాదారులు సప్పడి రామస్వామి, జాన్ కెనడి గారు,దాసరపు కుమార్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం శంకర్, డివిజన్ నాయకులు కొమ్ము రాకేష్, సజ్జరపు రాకేష్, మైన్ కమిటీ సలహాదారులు దొరబాబు, ఎలుక పెల్లి అంజి,కలవల అనిల్, ఎలగందుల అరవింద్, శేఖర్, ప్రవీణ్, ఆరేపల్లి రమేష్, సిద్దమల్ల రాజు,వేమూరి సురేందర్, హర్షం ప్రసాద్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం..

### - వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**మహబూబ్ నగర్,వెలుతురు : నవంబర్ 28**
రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బూతుపూర్ గ్రామంలో డీసీసీబీ బ్యాంక్ వారు ఏర్పాటు కార్యక్రమం ముఖ్యఅతిథిగా వారు విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతులు ఎవ్వరు కూడా ధైర్య పడుద్దని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని వారు అన్నారు. గత పది సంవత్సరాలలో రైతులను మోసం చేసిన టిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మొద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర రాజా నర్సింహా,జూపల్లి కృష్ణ రావు,తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, పలు జిల్లాల డీసీసీబీ చైర్మన్ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులను బోదనేతర పనులకు ఉపయోగించొద్దు: తపస్

**మెదక్, వెలుతురు నవంబర్ 28:**
మెదక్ పట్టణంలోని తపస్ కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన పనుల నుంచి మినహాయించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు వాస్తవ ధరలకు అనుకూలంగా వంట చార్జీలు ఇవ్వాలని, క్రమం తప్పకుండా నెలనెలా జీతాలు, బిల్లులు చెల్లించాలని, పాఠశాలలో వంట నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం కూడా నాణ్యమైన బియ్యం



సప్లై చేయాలని, ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టినప్పుడు మాత్రమే ఫుడ్ పాయిజన్ కాకుండా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరెడ్డి,శ్రీధర్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కులతో పచ్చదనం

### - మేయర్ అజయ్ యాదవ్

**మేడిపల్లి, వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లో పార్కుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.. గురువారం పార్కుల డెవల్మెంట్ విషయమై హెచ్ఎండిఏ అధికారులతో ఆయన చర్చించారు.. పార్కులను త్వరతగతిన డెవలప్ చేయాల్సని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పోరేషన్ పరిధిలోని 1, 4, 19, 21, 26 డివిజన్లలో పార్కుల డెవలప్మెంట్ కు చర్యలు తీసుకోవాల్సని అధికార్లకు సూశించారు.. పార్కులతో ప్రజలకు ఒక



ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, డీఈ, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గుప్త మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**మేడిపల్లి, వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి - పర్వతాపూర్ ప్రధాన రహదారిని నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ అమర్ సింగ్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్, 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్‌లు పాల్గొని రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. నిత్యం అత్యంత రద్దీగా ఉండే మేడిపల్లి పర్వతాపూర్ ప్రధాన రహదారి సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా




అడుగులు వేస్తున్నామని తెలిపారు.. అందులో భాగంగానే సీసీ రోడ్లను ప్రారంభించడం జరిందని వెల్లడించారు వారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి రవీందర్ పలువురు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బాల్య వివాహ రహిత జిల్లాగా యాదాద్రి భువనగిరి

## స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)

**భువనగిరి వెలుతురు నవంబర్ 28:**
ప్రభుత్వ బాల్య వివాహ ముక్త్ భారత్ మద్దతు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ ముక్త్ భారత్ బాల్య విహారహిత భారత్ ప్రచారాన్ని న్యూఢిల్లీలో ప్రారంభిస్తున్ననేపథ్యంలో బాల్య వివాహాలను వ్యతిరేకంగా స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ఎన్జీవోతో ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహిస్తుంది ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జై శ్రీ గారు జిల్లాను బాల్య వివాహ రహితగా చేయాలని తీర్మానించారు స్కోప్ అనేది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్‌లో భాగం ఇది బాలల రక్షణ హక్కుల కోసం పనిచేస్తున్న 250 పైగా ఎన్జీవో పార్ట్నర్స్ జాతీయ కూటమిలో ఒకటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహ్ ముక్తుభారత్ ప్రచారాన్ని ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో ప్రారంభించడం జరిగింది యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లాలో స్కోప్ సంస్థతో ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం సన్నిధమైంది దేశవ్యాప్తంగా 400 పైగా జిల్లాలో పనిచేస్తున్న 250 పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవో పార్ట్నర్స్ జాతీయ నెట్వర్క్ జస్ట్ ఫర్ చిల్డ్రన్ జే ఆర్ సి కూటమిలో పార్ట్నర్‌గా ఉంది సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ఈ వేడుకల్లో బోనగిరిజిల్లాలో పాల్గొని డబ్ల్యూహెచ్వో బాల్యవిహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గ్రామస్తులు గ్రామ పెద్దలు చైల్డ్ మ్యారేజెస్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సీఎం పీవో ఆశా వర్కర్లు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు మహిళలు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు బాల్య వివాహాలను నిర్మూలించడానికి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి గారు నవంబర్ 27న ప్రకటించిన బాల వివాహ్ ముత్తు భారత ప్రపంచానికి ప్రతిస్పందనగా జిల్లాలో ఈ కార్యక్రమం జరిగింది దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆమె ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం 25 కోట్ల మందికి చేరుతుందని భావిస్తున్నారు బాల్య వివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా జిల్లా న్యాయ సేవ నుండి వచ్చిన శంకర్ గారు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ వ్యాప్త ప్రచారం గురించి మరియు ఇది కొత్త స్థాయిలో వారి పనిని ఎలా వేగవంతం చేస్తుందని దాని గురించి మాట్లాడుతూ ఎన్జీవో డైరెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అధికారుల స్థానిక పెద్దలతో కలసి జిల్లాలో పనిచేస్తున్నా మని ఇలాంటి విహాహాలను అరికట్టాలని కోరారు ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రచారం ఈ పోరాటానికి కొత్త శక్తిని మద్దతును ఇస్తుంది ఇన్నాళ్లు సాగిన పోరాటం ఎటకేలకు బాల్య వివాహాలకు ముగింపు పలకడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చే క్షణం బాల్యవిహాల నేరానికి ఇకపై ఏ ఆడపిల్లకు కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామని భారత్ ప్రబంధానికి చాటి చెప్పింది




యొక్క కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ జయశ్రీ డిఎల్ఎస్ఎ డిపార్ట్మెంట్ నుండి జి శంకర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ కుమార్ మరియు ఎస్ఐ అర్జున్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి భాస్కర్ డిసిపిఓ నుండి కవిత



డీఈఓ ఆఫీసు నుండి శ్రీ హరి ఐయామ్, సఖి నుండి లావణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, స్కోప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉప్పలయ్య, స్కోప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య, సోమనరసై చైల్డ్ లైన్ నుండి స్వప్న మరియు కైలాస విద్యార్థి స్కోప్ స్టాప్ భాగ్యలక్ష్మి,సురేషు, అశ్విని, నరసింహారాజు అలాగే భగవత్ హై స్కూల్ మరియు గర్ల్స్ హై స్కూల్, భగత్ బీచ్ మహల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి ఫొటోను కూడా పెట్టాల్సిందే

**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**

**తిమ్మాపూర్, వెలుతురు నవంబర్ 28:**
రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఎలాగైతే పెట్టారో అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ లకు గురువారం అందించారు. ముఖ్య మంత్రి ఫొటో లను పెట్టినట్లుగానే ప్రధాని ఫొటోలను పెట్టాలని పేర్కొన్నారు.చట్టాలను గౌవించడం తో పాటుగా రాష్ట్ర, దేశ ముఖ్యమైన నాయకులను గౌరవించుకోవడం ప్రజల యొక్క భాద్యతగా పేర్కొన్నారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కానుగంటి మధుకర్ రెడ్డి,సుద్దాల సతీష్,పున్నం అంజయ్య, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు గుంతలమయం కారణంగా..
# ఆటోలో నిండు గర్భిణీ ప్రసవం..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం పుర్యానాయక్ తండాలో ఓ నిండు గర్భిణీ ఆటోలో ప్రసవం చేసుకొన్న సంఘటన చోటుచేసుకుంది. నిండు గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా రోడ్డు గుంతలమయం కారణంగా ఆలస్యం కావడంతో మార్గంమధ్యలో ఆటోలనే ప్రసవించింది. పుర్యానాయక్ తండాకు చెందిన బానోతు స్వప్నకు పురిటినొప్పులు రావడంతో కుటుంబీకులు ఆమెను ఆటోలో తీసుకుని




ఝరాసంగం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి బయ లుదేరారు. అయితే రోడ్లు అడుగడుగునా గుంతలమయంగా అధ్వానంగా ఉండటంతో సమయానికి హాస్పటల్ కు చేరుకోలేకపోయారు. అయితే ఆ మహిళ మార్గంమధ్యలో ఆటోలో ప్రసవించింది. ఈ ఘటనపై మండల వైద్యాధికారిణి డాక్టర్ రమ్య ఆటోలో ప్రసవిం చిన మాట వాస్తవమేనని ప్రస్తుతం ఝరాసంగం ప్రాథమిక కేంద్రం లో క్షేమంగా ఉన్నారని తెలిపారు.

# "నేతకాని" కుల హక్కుల సాధనకై ఉద్యమిద్దాం..

- నేతకాని కులాన్ని "ఏ"కేటగిరిలో చేర్చేవరకు ఉద్యమిస్తాం
- బీరెల్లి రంగాపూర్,నరసాపూర్ గ్రామాల్లో "నేతకాని" కులం గ్రామ సభలు
- బాడిష వెంకన్న ఆధ్వర్యంలో గ్రామసభ
- రాష్ట్ర అధ్యక్షులు కావిరి చిన్నికృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య



**ఏటూరునాగారం,నవంబర్28(వెలుతురు న్యూస్):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ గ్రామసభ గాంధర్ల కాంతారావు అధ్యక్షతన గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి(టీ-ఎన్ఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు కావిరి చిన్నికృష్ణ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేతకాని కులం వారు ఏజెన్సీ ప్రాంతమైన ఆదిలాబాద్ ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలలో అధికంగా ఉన్నామని వారు విద్యకు ఉపాధికి వైద్యానికి అభివృద్ధికి చాలా వెనుకబడి జీవిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో పోడు చేసు కున్న భూములకు పట్టాలు లేక బ్యాంకుల నుండి రుణాల అందక ఎస్సీ కార్పొరేషన్ నుండి సబ్సిడీ లోన్లు అందక వ్యవసాయ ఎరువులకు నోసుకోలేక గిరిజన అభివృద్ధి సంస్థలు ఎస్సీ కార్పొరేషన్ ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతం పేదరికం ఉన్నారని ప్రభుత్వం వారు నేతకాని కులముకు ప్రభుత్వము నుండి వచ్చే సబ్సిడీలు సహాయాలు ఏమాత్రం అందడం లేదని రాష్ట్ర అధ్యక్షులు చిన్నికృష్ణ గ్రామసభలను ఉద్దేశించి ప్రజలకు వివరించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గోగు మలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నేతకానిల బ్రతుకులు ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని చట్టాలు వచ్చినా ఎన్ని అవగాహన సదస్సులు పెట్టిన మా "నేతకాని" కులం అభివృద్ధికి ఏ ప్రభుత్వ నాయకులు శ్రద్ధ తీసుకోకపోవడం మూలంగా నేతకాని కులమైనా మేము చాలా వెనుకబడి ఉన్నామని మా బ్రతుకులు నిత్యం అటవీ ఉత్పత్తులపై చిన్నపాటి వ్యవసాయం కూలీలతో జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వ ప్రభుత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా "నేతకాని" కులంపై చర్చలు చేసి ప్రభుత్వపరంగా అన్ని రంగాలలో ఆదుకోవాలని ఆయన అన్నారు.

ములుగు జిల్లా అధ్యక్షులు దీకొండ కాంతారావు, ములుగు జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొండగొర్ల పోశయ్య, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి సునార్కాని శ్యామ్ మాట్లాడుతూ "నేతకాని" కులం ప్రధాన డిమాండ్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల వర్గీకరణ ఏర్పాటు చేస్తే నేతకాని కులానికి "ఏ" కేటగిరీలో చేర్పించాలని సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పోడు భూములు కొట్టుకున్న వార్కి హక్కుపత్రాలు ఇవ్వాలని విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థికంగా మమ్ములను మా జాతిని అభివృద్ధి పరచాలని గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలో ఉన్న ప్రాంత ఎస్సి నేతకాని కులం వారికి ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సీనియర్ నాయకులు సునార్కని వెంకటయ్య,రాంబాబు జిల్లా నాయకులు జనగాం నరసింహారావు సీనియర్ నాయకులు సల్లూరి సత్యం సీనియర్ నాయకులు సల్లూరి నర్సింగరావు సీనియర్ నాయకులు గోగు నరసింహ రావు సీనియర్ నాయకులు గోగు దాసరావు నాయకులు దుర్గం మల్లయ్య మండల నాయకులు మండల నాయకులు వీరయ్య మండల నాయకులు నారాయణ బాడిస వీరయ్య చెన్నూరి సీతారాములు చెన్నూరి రంగారావు జనగాం నరసింహయ్య,నారాయణ,సత్యం,సదయ్య,శంకర్,గట్టయ్య జనగాం వీరయ్య తదితరులు నేతకాని కులం గ్రామ సభలకు హాజరై విజయవంతం చేయడం జరిగింది.




## జహీరాబాద్‌లో జోరుగా సాగుతున్న
# టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ..

- టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాదబీమా
- ప్రస్తుతం తెలంగాణలో 50వేలకు పైగా సభ్యత్వాలు జరిగాయి.
- ముఖ్య అతిధిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 28:**తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి రాష్ట్ర రాజకీయాలతో పాటే జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. పార్టీ ఆవిర్భవించిన 9నెలల్లోనే నాటి ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జహీరాబాద్ లో టిడిపి అసెంబ్లీ నియోజకవర్గం బాధ్యులు టి.సురేష్ ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-26 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా, 10 వేలు అత్యవసర సాయం కింద వర్తిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నమ్ముకున్న వారికి మంచే జరిగిందని వివరించారు. జహీరాబాద్ లో టిడిపి కార్యకర్త మరణిస్తే అతని భార్య మంజుల ఆమె బిడ్డ గాయత్రిని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ద్వారా మంచి విద్యను అందించారని బీటెక్ వరకు చదువుకొని ఆ తర్వాత సాఫ్ట్వేర్ ఉద్యోగంలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. అదేవిధంగా 2015లో బసమ్మ అనే మహిళకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా సభ్యత్వంగా లభించిందని గుర్తు చేశారు. సభ్యత్వం చేయడం ద్వారా కార్యకర్తకు అనుకొని పరిస్థితుల్లో ఏదైనా జరిగితే ఆ కుటుంబానికి ఆర్థికంగా ప్రమాద బీమా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రస్తుతం తెలంగాణలో 50వేలకు పైగా సభ్యత్వాలు జరిగాయని వివరించారు. తెలంగాణలో సభ్యత్వాల నమోదు వేగంగా సాగుతుందన్నారు. రాష్ట్ర జాతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ఒరవడిని సృష్టించుకున్న తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో నేటికీ ప్రజల్లో మంచి ఆదరణ, అభిమానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పెంటన్న, సంజీవ్,జమీర్, ఇమ్రాన్, సాయి, రాజుమహిళా నాయకురాలు బసమ్మ పాల్గొన్నారు.




## ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 28:**
అధికారుల సూచనల మేరకునేను ప్రమాదాలనివారణకు బుధవారం, గోదావరిఖని, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, మరియు,హెచ్‌కెఆర్, ఇంచార్జిరామకృష్ణ,తో కలిసిబ్లాక్, స్పాట్ లను ప్రమాదాలకు గురయ్యే ప్రాంతం, సందర్శించారు, మరియు,మున్సిపల్, జంక్షన్, ఆర్‌టిసి వద్ద రాజీవ్ రహదారిపై లైటింగ్,స్టాపర్లు,సైన్ బోర్డులు... మొదలైన వాటిని సరి చేశారు. జీడీకే-1టౌన్ పోలీస్ స్టేషన్,పరిమితుల్లో బస్,స్టాండ్,మంథని క్రాస్ రోడ్... పరిశీలించి ప్రమాదాలకు నివారణ చర్యలు తీసుకున్నారు. గోదావరిఖని వన్ టౌన్ సిఐ,ఇంద్రసేనారెడ్డి, అభినందనలు తెలిపారు,

## ఎమ్మెల్సీఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### సమావేశంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 28:**
పట్టభద్రుల మరియు ఉపాధ్యాయమండలిఎమ్మెల్సీఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం,హైదరాబాద్,లోనిరాష్ట్రకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీభవన్లో,తెలంగాణ ప్రదేశ్,ఇన్చార్జి దీపక్,అధ్యక్షతన ఏర్పాటుచేయడం జరిగింది.సన్నాహక్క,సమావేశంలో రామగుండం, ఎమ్మెల్యే మక్కన్ సింగ్,పాల్గొని ప్రసంగిస్తూఉమ్మడి మెదకు-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ,పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ పదవీ కాలంమార్చి-2025 తో ముగియనున్నది. అదేమాసంలోభారత ఎన్నికలకమిషన్ జారీ చేసినతేదీలోఎన్నికలు నిర్వహించబడుతాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక ఓట్లు వేసి



గెలిపించాలని పట్టభద్రుల, ఉపాధ్యాయమండలి ఎమ్మెల్సీ ఓటరు మహాశయులను రామగుండం ఎమ్మెల్యే కోరారు. తెలంగాణలోకాంగ్రెస్,పార్టీప్రభుత్వం,లోఉంది,ఈ ప్రజా ప్రభుత్వానికి,అండగాఉండడానికి,నిరుద్యోగులకుఉపాధిఅవకాశాలుకల్పించడానికి, ఉపాధ్యాయులకు ఏదైనాసమస్యలు త్వరితగతిన పరిష్కరించదానికి శాసనమండలికి కాంగ్రెస్,పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐటీ శాఖమంత్రిశ్రీధర్ బాబు,ఉత్తమ్,కుమార్ రెడ్డి,సితక్క,తెలంగాణ ప్రదేశ్అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దళిత, బహుజన, మహిళావర్గాల అభ్యున్నతికోసం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే

### మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని వెలుతురు,నవంబర్ 28:**
వర్ణ వివక్షను రూపుమాపడంకోసం, దళిత,బహుజన, మహిళావర్గాల అభ్యున్నతికోసం, మహాత్మాపూలే కార్యాచరణ మహోన్నతమైనదని రామగుండంమాజీ శాసనసభ్యులు పెద్దపల్లిజిల్లా బి.ఆర్.ఎస్,పార్టీ అధ్యక్షుడుకోరుకంటి చందర్,అన్నారు. మహాత్మాజ్యోతిబా పూలేవర్ధంతిసందర్భంగాఆయనకునివాళులుఅర్పించారు.స్థానికరాజేష్,దియేటర్, సమీపంలోనీ పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చందర్, పూలమాలవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహనీయులు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.



బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులునూతి తిరుపతిఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీమేయర్ నడిపెల్లిఅభిషేక్ రావు, కార్పోరేటర్,బాదె అంజలి,నాయకులు అచ్చేవేణు, బోడ్డుపల్లి శ్రీనివాస్,నారాయణ దాసుమారుతి, మెడి సదానందం, సట్టు శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, తిమ్మెతి ధర్మాజీకృష్ణ, ఆర్శనపల్లి శ్రీనివాస్ ఆవునూరి వెంకటేష్, పాల్గొన్నారు.

## అనార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలి

### - మాజీఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్28:** సమాజంలోని అనార్థులకుతమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని రామ గుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులుకోరుకంటి చందర్,పిలుపు నిచ్చారు. స్వర్గీయ కోరుకంటి విజయ, వర్ధంతి సందర్భంగాస్థానిక పోచమ్మదేవాలయం ఆవరణలోశ్రీధర్మశాస్త్ర అన్నదాన వెదిక ద్వారామాజీఎమ్మెల్యే కోరుకంటిచందర్, అన్నదానంచేసారు. అనంతరంఆయన మాట్లాడుతూ... పెదవారికిఅకలితో ఉన్నవారికిఅదుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్,బాదె అంజలి,కవిత, సరోజిని



నాయకులు అచ్చే వేణు బోడ్డుపల్లి శ్రీనివాస్ కౌటం బాబు నారాయణదాసు మారుతి, మెడిసదానందం, సట్టుశ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, తిమ్మెతి ధర్మాజీకృష్ణ, ఆర్శనపల్లి శ్రీనివాస్, ఆవునూరి వెంకటేష్, పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యంతో సంస్థ మునుగడ ప్రశ్నార్థకంగా మారింది

**గోదావరిఖని వెలుతురు, నవంబర్ 28:**
సింగరేణిలో రాజకీయ జోక్యంతో సంస్థమను గడ ప్రశ్నార్థకంగా మారిందని, టిఎన్‌టియు సి, నాయకులుపెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. గోదావరిఖనిప్రెస్, క్లబ్ లోగురువారం,ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో టిడిపి,నాయకులు కోటగిరి పాపయ్యతో కలిసిసత్యనారాయణ, మాట్లాడుతూ సింగరేణిసంస్థలోఈ విధానం ఇలాగే కొన సాగితేసంస్థ మళ్ళీబి ఐ ఎఫ్ ఆర్,లోకి వెళ్ళే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో ఉన్నముఖ్యమంత్రులు ఎవ్వరు సింగ రేణిలో జోక్యంచేసుకోలేదని, కేసీఆర్, ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాతనే సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని,ఆ విధానాన్నేరేవంత్,రెడ్డి, కూడా అవలంబిస్తూ సింగరేణినిధులను ప్రభుత్వఅవసరాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణిలో కొత్త బావులురావడం లేదని,కొత్తఉద్యోగాలు రాక నిరుద్యోగ సమస్య పెరుగుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. సింగరేణి మనుగడ మకోసం సింగరేణి కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకులురాజకీయ జోక్యంలేకుండా పోరాడాలని కోరారు. కోటగిరిపాపయ్య, మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో టీడీపీసభ్యత్వ నమోదుకార్యక్రమం గతనెలరోజులుగా సాగుతుందని తెలిపారు.100 రూపాయలుపెట్టీ సభ్యత్వం




తీసుకుంటే 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, కల్పించడం జరుగుతున్నదని ఈ అవకాశంప్రజలు వినియోగించుకొని ప్రతిఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలనికోరారు. ఈ విలేఖరుల సమావేశంలో, టి ఎన్ టి యు సి, నాయకులు నగునూరి రాజయ్య, సంగంరాజు, గుండబోయిన ఓదెలు,ఎండీ. వాహిద్, జనగాం కుమార్,బొబ్బిలి మల్లయ్య, పాల్గొన్నారు.

# హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీతాల నుంచి వేల రూపాయలు కాజేస్తున్న కాంట్రాక్టర్లు..

### తక్షణమే అటువంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

### కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్మికులను పెర్మనెంట్ చేయాలి...

### లేదంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తాం : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 28:**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు తక్షణమే, అసెంబ్లీ సమావేశాలలోగా ప్రభుత్వ నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించి పట్టించుకోకుండా వదిలేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ని సక్రమమైన పద్ధతిలో జమ చేయాలని సమస్యలు పరిష్కరించాలని






కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న వేతనాల్లో నుంచి కూడా కాంట్రాక్టర్లు వేల రూపాయలు కాజేస్తున్నా చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, గతంలో కూడా వేతనాలు పోరాడితేనే పెరిగాయని, పెంచుకున్న చరిత్ర ఉందని, భవిష్యత్తులోనూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ మహి, యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు పవన్, ముస్తఫా, అఖిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత ఆరికెపూడి గాంధీ... జనంపల్లి పురేందర్ రెడ్డి..

**కూకట్‌పల్లి, నవంబర్ 28 వెలుతురు:**
ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉండే నేత శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ గురువారం తన కార్యాలయంలో షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ గత రెండు రోజుల్లో సుమారు 160 మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కల్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ కాలనీలలో సిసి రోడ్లు బిటి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న నాయకుడనే కొనియాడారు. ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, కాశీనాథ్ యాదవ్, శాస్త్రి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గోదావరి నదికి మహా హారతి

**గోదావరిఖని వెలుతురు, నవంబర్ 29:**
గోదావరిమహా హారతి ఉత్సవ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రంగోదావరి నది మాతకు మహా హారతి కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు ఖ్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన మహా హారతి కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొని ముందుగా గోదావరి నీటితో శివ లింగానికి అభిషేకం నిర్వహించారు. ఉత్సవ సమితి సభ్యులు,భక్తులతో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఒజ్జ వెంకటేశ్వర్లు శివ లింగానికి బిల్వార్చన, ప్రత్యేక పూజలు చేయించారు. మహిళలు గోదావరి నదిలో కార్తీక దీపాలను వదులుతూ తమ కుటుంబం, పసుపు కుంకుమలు బాగుండాలని గోదారమ్మ తల్లిని వేడుకున్నారు.

ఈ సందర్భంగా గోదావరి హారతి కార్యక్ర మానికి సహకరించిన ఐఎంఏ, అధ్యక్షులు డాక్టర్ క్యాస శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి డాక్టర్ లక్ష్మీవాణి, దంత వైద్య నిపుణులు డాక్టర్ దేవత చిరంజీవి, ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు గుండా మంజుల లను ఉత్సవ సమితి సభ్యులు ఆత్మీయంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నది మాతకు మహా హారతి కార్యక్రమం నిర్వహించడం ఒక మంచి కార్యక్రమమని అన్నారు. గోదావరి నదికి హారతులు ఇవ్వడమే కాదు నదులను కలుషితం కాకుండా చేయకుండా కాపాడుకోవడం కూడా మన భాధ్యతగా భావించాలని సూచించారు. నది జలాలల్లో పుణ్యస్నానాలను ఆచరించే మనం నదిలో వ్యర్థ పదార్థాలను కలుగకుండా శుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం భక్త సందోహం నడుమ గోదారమ్మ తల్లికి మహా హారతిని



ఇచ్చారు.

ఈకార్యక్రమంలో గోదావరి హారతి ఉత్సవసమితిరాష్ట్ర కో కన్వీనర్,క్యాతం వెంకటరమణ, ఆహ్వానసమితి అధ్యక్షులు డాక్టర్ క్యాస శ్రీనివాస్,ప్రధాన కార్య దర్శులు, డాక్టర్ లక్ష్మీవాని,డాక్టర్ దేవత,రమ్య, చిరంజీవి, ఈసంపల్లి వెంకన్న,అనగం కృష్ణమూర్తి, నలుమాసు సత్తయ్య, ఒజ్జలవెంకటేశ్వరశర్మ, తాటిపెల్లి వెంకన్న, గుండమంజుల కోడూరి రమేష్,గజెల్లి వెంకటేశ్వర్లు,అంశాల వీరేశం,అశోక్ రావు, ఆవునూరుశ్రీనివాస్, రంగరజిత,యాద మమత, జయశ్రీ,భాగ్యలక్ష్మి, పద్మ,కృష్ణప్రియ పాల్గొన్నారు.



## హిమాయత్ నగర్‌లో ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి

**వెలుతురు, హిమాయత్ నగర్, నవంబర్ 28:**
మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆఫీసులో నివాళులు అర్పించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్.జ్యోతిరావు పూలే ఒక మహోన్నతమైన వ్యక్తి అని సంఘం అభివృద్ధి చెందాలంటే బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయాలంటే ముఖ్యంగా దారిలో మాతృమూర్తుల యొక్క భాగస్వామ్యాన్ని గుర్తించి సంస్కరణ అనేది తన ఇంటి నుంచి మొదలు పెట్టాలని మొదటిగా భార్యకు విద్యను నేర్పించి ఉపాధ్యాయురాలుగా మార్చి మహిళలందరూ విద్యను అందించి సంస్కరణ అన్నది తన ఇంటి నుంచే మొదలుపెట్టి ఎంతోమంది అభ్యున్నతికి సమాజ శ్రేష్క కృషిచేసిరా జ్యోతిరావు పూలే వర్ధంతిని జరుపుకుంటూమని మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు.

పూలే యొక్క ఖ్యాతిని అందరికీ తెలియజేయడానికి అందరూ కూడా కృషి చేయాలని చెప్పడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ లీడర్ జి.రామన్ గౌడ్ .సకీ హుస్సేన్,మహేష్ కుమార్, ప్రియరాజస్వాల్, సంజీవరెడ్డి, రమేష్, మమ్మద్ ఫరూక్, ఏ.కొండయ్య, పూర్ణచందర్, శివకుమార్, రన్వీర్, రామ్, మహేందర్, శిల్ప, మనిషా, అక్షయ, దివ్య, జగదీష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జిను కలిసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 28 :**
ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్‌ను నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్ నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ నే సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు చాంద్ పాషా, అబ్దుల్ జబ్బార్, షేక్ అంజేద్, సల్మాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 28 :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం ర్యకాల్ గ్రామానికి చెందిన గైని చంద్రమ్మ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన



45,000 రూపాయల చెక్కును స్థానిక ర్యాకల్ వాస్తవ్యులు తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీ బాయి రవీందర్ నాయక్ గారికి అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ రాజు, రిపోర్టర్ భూమయ్య, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ బీసీ సంఘం యువత తాలూకా అధ్యక్షులు దత్తుకురుమ, దస్తగిరి తదితరులు ఉన్నారు.

## బీజేపీ నాయకత్వంలో త్వరలో నిజమైన అభివృద్ధి చెందనున్న తెలంగాణ రాష్ట్రం

### - బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 28:**
కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో బీజేపీ తెలంగాణ ఎంపీ,ఎమ్మెల్యేలు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని కలిసి తెలంగాణ అభివృద్ధి కోసం చర్చించడం శుభపరిణామం అని తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నా తెలంగాణ మీద ఉన్న ప్రత్యేక అభిమానంతో ప్రధానమంత్రి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్, తెలంగాణ ఎంపీ లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణమ్మ, ఎమ్మెల్యే లు కాటేపల్లి వెంకటరమణ రెడ్డి, రాజసింగ్, ఎంఎల్సీ ఎవిఎన్ రెడ్డి తదితర నేతలకు ప్రత్యేకంగా సమయం కేటాయించడం,అలానే బీజేపీ ప్రజాప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి కోసం చర్చించడం మోడీ గారికి తెలంగాణ ప్రజల పట్ల ఉన్న అభిమానం కి నిదర్శనం అని అన్నారు.



గత కెసిఆర్ పాలన,నేటి కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విముఖంగా ఉన్నారు అని,ప్రజల చూపు ఇప్పుడు బీజేపీ పైన ఉంది అని,అత్యంత నిబద్ధత కలిగిన తెలంగాణ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలంతా కష్టపడి బీజేపీ ని తెలంగాణ లో అధికారం లోకి తీసుకుని రావాలి అని మోడీ గారు చెప్పడం అంతా గమనించాలి అని బాల్ రెడ్డి కోరారు.

బీజేపీ కేంద్ర ఉపాధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి డికే అరుణమ్మ రాష్ట్రం లో రైతులపై, ఆదివాసీలపై,అణగారిన ప్రజలపై రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న దమనకాండ ను ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారని,దీని పైన ప్రధానమంత్రి రైతుల పట్ల,గిరిజనుల పట్ల తన సానుభూతి వ్యక్తం చేయడ%శీ% సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. మహారాష్ట్ర లో అత్యంత ఘన విజయం,తెలంగాణ లో కిషన్ రెడ్డి గారి నాయకత్వం లో ప్రజాసమస్యల మీద పోరాటం,రికార్డ్ స్థాయి లో బీజేపీ సభ్యత్వ నమోదు కొనసాగుతూ ఉండడం లాంటి

పరిణామాలు చూస్తుంటే త్వరలోనే కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా చెప్పిన పేలని బాంబుల లా కాకుండా, అసలైన నాటు బాంబులు వరుసగా కాంగ్రెస్ ప్రభుత్వం పైన,వారి అప్రజాస్వామిక విధానాల పైన పడటం ఖాయమని అనిపిస్తోంది అని,ఈ కాంగ్రెస్ పార్టీ కబంధ హస్తాల లోంచి తెలంగాణ ప్రజలు విముక్తి చెంది అభివృద్ధి చూడడం తథ్యం అని బాల్ రెడ్డి ప్రకటించారు.

## మన ఆలోచన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 129 వర్ధంతి

**నాగోల్ వెలుతురు నవంబర్ 28:**
మన ఆలోచన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 129, వర్ధంతి నాగోల్ లోని అవేర్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆవేర్ ఫౌండేషన్ చైర్మన్ కటకం నర్సింగ్ రావు, నరసింహ సార్, దేవేందర్ జి, దశరథ సాగర్, నర్సింగ్ మేతర, సత్యం ఆర్టీసీ, రాజీవ్, కోటగిరి మల్లేష్, బి శ్రీనివాస్, శివ, మరియు ఆవేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## భగవద్గీత శ్లోకాల,పఠనం చిన్నారులను ఆధ్యాత్మికం వైపుగా మంచి మార్గం వైపుగా నడిపిస్తుంది

### - విశ్వ భారతి విద్యాసంస్థ చైర్మన్ యాదగిరి గౌడ్

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్. 28:**
భగవద్గీత శ్లోకాల పఠనం చిన్నారులను అధ్యాత్మికంవైపుగా, మంచిమర్గంవైపుగా నడిపిస్తోందని,ఎన్ టి పి సి,విశ్వభారతి విద్యాసంస్థలచైర్మన్ బందారపుయాదగిరి గౌడ్,అన్నారు

గీతాజయంతి సందర్భంగాగీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో గురువారం,ఎన్టిపిసి, లోనివిశ్వభారతి స్కూల్ లోచిన్నారి, విద్యార్థులకు భగవద్గీతకంఠస్థ శ్లోకాలపోటీలు నిర్వహించారు.

ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నయాదగిరి గౌడ్,చిన్నారులను ఉద్దేశించిమాట్లాడుతూచిన్నతనంనుండే విద్యా,బుద్ధులు నేర్పుతూవారిదృష్టిని చెడువైపుగామరల

నీయకుండాభక్తిమార్గంవైపుగాతీసుకువెళ్లడం మంచిఆలోచన అని అన్నారు. భగవద్గీత చదవడం మూలంగా మనిషి జీవన విధానాన్ని తెలియజేస్తుందని, గీతలోవేదాలు,

పురాణాలు, ఇతిహాసాలు, ఉపనిశక్తులు అన్ని బోధించ బడుతాయని ప్రతిఒక్కహిందువు భగవద్గీతను చదవాలని సూచించారు. ఈపోటీల్లో విశ్వభారతి హైస్కూల్, సెయింట్ జోసఫ్ స్కూల్, నవోదయహైస్కూల్, సాయి విద్యాలయం, కృష్ణవేణి టాలెంట్,స్కూల్ విద్యార్థులు పాల్గొనగా, శిశుస్థాయిలో ఆద్య , విశ్వభారతిస్కూల్, ఫస్ట్,పూనమ్,సాయి విద్యాలయం సెకండ్, మనస్విని,నవోదయ థర్డ్,బహుమతులు, ప్రాథమిక



స్థాయిలో వివేశ్,విశ్వభారతి ఫస్ట్,అక్షర,కృష్ణవేణి టాలెంట్,స్కూల్ సెకండ్,స్నిథిక్, నవోదయస్కూల్,థర్డ్ మాధ్యమికలోఆశిష్ , కృష్ణవేణి,ఫస్ట్, ఉన్నత,లోజస్వంత్ , విశ్వభారతి,ఫస్ట్ బహుమతులను అందుకున్నారు.వీరికి అతిథులచేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

ఈకార్యక్రమంలోగీత ప్రచారసమితి ప్రతినిధులువేపూరి రాములుగౌడ్, సత్యనారాయణ, లక్ష్మణ్, కోమళ్ల స్వామి పాల్గొన్నారు






## సిద్దిపేట జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం నివాస సముదాయం వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ను గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.గురుకుల



పాఠశాల ఆవరణలోపాఠశాల వంటగది, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రతలను పరిశీలించారు.

పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బుష్ క్లియరెన్స్ చేయాలని మంత్రి ప్రభాకర్ ఆదేశించారు. ఇప్పటికే 50 శాతం రెంట్లు పూర్తి చేశామని యజమానులు భవనంలో పెండింగ్ పనులు ఏం లేకుండా చూసుకోవాలని సూచించారు.

వంటశాలకి వంట చేస్తున్న సిబ్బందితో ఈ సందర్భంగా చర్చించారు. విద్యార్థులకు వంట చేసిన భోజన శాఖాహారాలను మంత్రి పరిశీలించారు.ఎక్కడ లోపం లేకుండా చూసుకోవా లని మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలు పెంచిందని ఆహార నాణ్యత లో లోటు ఉంటే చర్యలు తప్పవని మంత్రి ప్రభాకర్ హెచ్చరించారు.

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు.విద్యాబోధన ఎలా ఉందని, ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ప్రభుత్వం గురుకులాలు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగుతుందా అని ఆరా తీశారు.

రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల్లో డి ఎం ఎచ్ ఓ.డీఆర్డీఐ.డీపీఓ, స్థానిక పంచాయతీ సెక్రటరీ లతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి 15 రోజులకోసారి విజిట్ చేయాలని మంత్రి ఆదేశించారు.నాణ్యమైన ఆహారంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు విధిగా హెల్త్ చెకప్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల ప్రాంగణంలో మునగా, జామ, కరివేపాకు తదితర అవసరమైన చెట్లను పెంచాలని మంత్రి అధికారులకు సూచించారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్:

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ గురుకులాల్లో గతం కంటే మెరుగైన విధంగా ప్రభుత్వం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉండేలా అనేక రకాల చర్యలు తీసుకుంటుందన్నారు.ఏమైనా సమస్య ఉంటే ప్రిన్సిపల్‌లు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని మంత్రి సూచించారు.ముఖ్యమంత్రి సూచన మేరకు జిల్లా కలెక్టర్లు ,అడిషనల్ కలెక్టర్ లను జిల్లా కమిటీ గా వేస్తూ నలుగురు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అధికారులు మండల స్థాయిలో డిఎంహెచ్ఓ,డీఆర్డీఓ డీపీఓ, పంచాయతీ సెక్రటరీ లను సభ్యులుగా వేసి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి



ప్రభాకర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సందర్శించడం నివేదిక రూపొందించడం లాంటివి చేయాలని మంత్రి ఆదేశించారు.ఎక్కడ ఫుడ్ పాయిజన్ అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ప్రభుత్వం కాస్మొటిక్ ,డైట్ చార్జీలు పెంచింది.

ఫుడ్ మెనూ మారాలి,ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు. పిల్లలకు ఉపాధ్యాయులు ధైర్యం ఇవ్వాలి ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురండంటూ మంత్రి ప్రభాకర్ తెలిపారు.కొందరు రాజకీయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో కిరాయిలు ఇవ్వలేక ,మెస్ చార్జీలు. ఇవ్వలేక ఇబ్బందులు పెట్టారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

భవిష్యత్‌లో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తామని గురుకుల మీద పాలిటిక్స్ చేయద్దని మంత్రి ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులకు బట్టలు ,పుస్తకాలు అన్ని రకాల కిట్స్ ఇస్తున్నాం. ప్రభుత్వం మీద ఏమైనా సూచనలు చేయాలంటే చేయండి. విద్యార్థుల మీద రాజకీయం చేయద్దు.విద్యార్థి నాయకుడిగా అన్నిటి మీద కన్సర్న్ ఉందని మంత్రి ప్రభాకర్ అన్నారు.ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ లలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు రావాలని మంత్రి ప్రభాకర్ కోరారు.







## జిడిఎస్(జనరల్ డ్యూటీ అసిస్టెంట్) సెంటర్లో 16,17,18 బ్యాచ్‌లకు సర్టిఫికెట్స్ పంపిణి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 28:**
గురువారం రోజున బోయిన్పల్లి జిడిఎస్(జనరల్ డ్యూటీ అసిస్టెంట్) సెంటర్లో 16.17.18 బ్యాచ్ లకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ అమిత్ దూదువాని (ఇండస్ట్రియల్ లిస్ట్) ముఖ్యవక్తగా అన్నదానం సుబ్రమణ్యం. ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యదర్శి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు మరియు బోయిన్పల్లి బాగ్ సంఘచాలక్ సాంబమూర్తి మరియు సేవా భారతి ప్రాంతా సంఘటన మంత్రి శ్రీ వాసు మరియు ప్రాంత సేవ ప్రముఖ్ శివ శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది మరియు స్టాఫ్ పాల్గొనడం జరిగింది



GeneralNEWS
జనరల్‌న్యూస్
శుక్రవారం
29, నవంబర్ 2024



## నూతన డ్రాకా భవనంను ప్రారంభించిన కొత్త కురుమ మంగమ్మ శివకుమార్

**తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 28:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో శ్రీరామ్ నగర్ కాలనీలో నూతన డ్రాకా భవనాలు ఓపెనింగ్ కార్యక్రమంలోపాల్గొన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు 21వ వార్డు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ టి.పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు డ్రాకా పొదుపులను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మల్లిక డ్వాక్రా పొదుపు సంఘం మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్



**ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు**
**తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్**
**మార్కుల విధానంలో భారీ మార్పులు**
**2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు**
**ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ**

**హైదరాబాద్,నవంబర్ 28(వెలుతురు):** రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ఉభయ సభలు నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 28 (వెలుతురు):** పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం



నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయ సభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి. గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడింది.

## విద్యార్థులకు నాణ్యత లేని భోజనం..

**గురుకుల సిబ్బందికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చివాట్లు**
**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు**

**హైదరాబాద్,నవంబర్ 28 (వెలుతురు):** రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గురుకులాన్ని గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ప్రభుత్వం నుంచి బిల్లులు తీసుకుంటున్నప్పుడు.. విద్యార్థులకు సరిపడా భోజనం ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆ గురుకులంలో ఉండే విద్యార్థులకు రెండు గిన్నెల నిండా అన్నం వండితే సరిపోతుంది.. కానీ ఒకే గిన్నెలో అన్నం మాత్రమే ఎందుకు వండుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం ఉడకలేదని, నీళ్ల పప్పు, నీళ్ల చారు ఎందుకు వడ్డిస్తున్నారని ప్రశ్నించారు. మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు విద్యార్థులకు నాన్ వెజ్ పెట్టాల్సి ఉండగా, నెలలో ఒకే రోజు నాన్ వెజ్ పెడుతున్నారని తెలిసి గురుకుల సిబ్బందిపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులంలోని విద్యార్థుల కోసం 30 లీటర్ల పెరుగు వాడాల్సి ఉండగా, కేవలం ఆరు లీటర్ల పెరుగుతో సరిపెట్టడంపైనా సిబ్బందిని నిలదీశారు. వారానికి ఐదు కోడి గుడ్లు ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పడంతో.. దానిపైనా గురుకుల సిబ్బందిని జీవన్ రెడ్డి నిలదీశారు. తన పరిశీలనలో వెల్లడైన సమస్యలను కలెక్టర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి.. అమలుల్లో మాత్రం శూన్యం

**సక్కగా నడిచే సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం**
**విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ : హరీశ్‌రావు**

**హైదరాబాద్, నవంబర్ 28 (వెలుతురు):** ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు.

రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

# రైతు భరోసాకు ఎగనామం - పంటల కొనుగోళ్లకు శఠగోపం

**రుణమాఫీ పేరుతో పంగనామాలు**
**ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత**
**దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం**
**రామన్నపేటను రావణకాష్టం చేసింది**
**లగచర్ల రైతులను జైలుపాలు చేసింది**
**రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?**
**అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?**
**కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం**



**హైదరాబాద్, నవంబర్ 28 (వెలుతురు):** రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ Xలో ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# డిసెంబర్ నెలలో స్కూళ్లకు భారీగా సెలవులు

**9 రోజులు హాలీడేస్ వచ్చే అవకాశం**

**హైదరాబాద్, నవంబర్ 28(వెలుతురు):** తెలుగు రాష్ట్రాల్లో దసరా నుంచి స్కూళ్లకు సెలవులు ఎక్కువగా వస్తుంటాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో దసరా సెలవులు వచ్చాయి. దీపావళి కూడా అక్టోబర్ నెలలోనే వచ్చింది. దీంతో అక్టోబర్ లో స్కూళ్లకు ఎక్కువగానే సెలవులు వచ్చాయి. నవంబర్ లో పండుగలు లేకపోవడంతో పూర్తిగా బడికి వెళ్లిన స్టూడెంట్స్ కు మళ్లీ సెలవుల సీజన్ ప్రారంభం అయ్యింది. డిసెంబర్ నెలలో దాదాపుగా 9 రోజులు సెలవులు వస్తున్నాయి. వీటిల్లో 7 సెలవులు ప్రభుత్వ హాలీడేస్ కాగా… రెండు ఐచ్ఛిక సెలవులుగా ఉన్నాయి. ఇక మిషనరీ స్కూల్స్ లో 10 రోజులు హాలీడేస్ ఇచ్చే అవకాశం ఉంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా మిషనరీ పాఠశాలల్లో అదనపు సెలవులు ఉంటాయి. డిసెంబర్ నెలలో పాఠశాలలకు భారీగా రానున్నాయి. డిసెంబర్ లో 5 ఆదివారాలు, ఒక రెండో శనివారం, క్రిస్మస్ హాలీడే కలిపి 7 రోజులు హాలీడేస్ ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు క్రిస్మస్ ముందు లేదా తర్వాత రోజు కూడా సెలవు ప్రకటిస్తారు. దీంతో సెలవులు 8 రోజులకు చేరాయి. మిషనరీ పాఠశాలలకు విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం 5 రోజులు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజులు




హాలీడేస్ మంజూరు చేశారు. డిసెంబర్ లోని 5 ఆదివారాలు కలిపి మొత్తం 10 రోజులు మిషనరీ పాఠశాలలకు సెలవులు రానున్నాయి. రెండో శనివారం సెలవుతో కలిపితే వీటి సంఖ్య 11కు చేరుతుంది. ఇక జనవరిలో సంక్రాంతి సెలవుల సందడి ఉంటుంది.

డిసెంబర్, జనవరి సెలవులు పూర్తైన తర్వాత విద్యార్థులు పరీక్షల సన్నద్ధత మొదలవుతుంది. ఏపీలో క్రిస్టియన్ మైనారిటీ విద్యాసంస్థలకు డిసెంబర్ 22 నుంచి 29 సెలవులు ఇచ్చే అవకాశం ఉంది. ఏపీలో మరోసారి స్కూళ్లకు వరుస సెలవులు వచ్చే అవకాశాలున్నాయి.

వర్షాకాలంలో భారీ తుపానులు, వరదల కారణంగా భారీగా సెలవులు వచ్చిన సంగతి తెలిసిందే. మరోసారి ఏపీకి తుపాను ముప్పు పొంచివుండటంతో అప్రమత్తం ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. దీంతో వర్షప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించే అవకాశం వుంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీ, తమిళనాడుతో అండమాన్ నికోబార్ దీవులపై ఎక్కువగా ఉంటుదని ఐఎండీ తెలిపింది. ఏపీలోని దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది.

# దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

**దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం- మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క**

**హైదరాబాద్, నవంబర్ 28 (వెలుతురు):** మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు.



ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు.

ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

## నీటి సమస్య పరిష్కారం కోసం జలమండలి కార్యాలయంకు కాలనీ వాసులు

**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 28:** హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనిలో గత 5,6 నెలలు గా త్రాగునీరు సరిగ్గా రావడంలేదని సంబంధిత జలమండలి సిబ్బందికి తెలిపినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయం.

దీంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ను గురువారం నాడు జల మండలి కార్యాలయానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5,6 నెలలుగా హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనివాసులు త్రాగునీరు సరిగ్గా రావడంలేదని సమాచారం ఇచ్చినప్పటికీ జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వివరించడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పటికైనా డివిజన్ వాసులకి ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు



ఈ కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చిన్న .లింగ రెడ్డి .హరినాథ్ బాబు .నరహరి .జనార్దన్ రెడ్డి .బుచ్చి రెడ్డి .సుబ్రహ్మణ్యం .బీజేపీ నాయకులు జంజ్య నాయక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అందరు చదువు కోవాలన్నదే పూలే లక్ష్యం

**రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ - మంత్రి పొన్నం ప్రభాకర్**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 28:** కరీంనగర్ జిల్లాలోని చిగురు మామిడి మండలం సుంధరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంఘా సంస్కర్త ,మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించారు,సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే అని మంత్రి ప్రభాకర్ అన్నారు. తల్లిదండ్రులు ఒక పూట తినకున్న మీ పిల్లలను మంచిగా చదివిపించాలన్నారు. అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుంది,తెలివి ఎవరికి సొంతం కాదన్నారు. జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలని మంత్రి ప్రభాకర్ అన్నారు. మనం ఏం పని చేసిన మన ధర్మాన్ని నెరవేర్చాలి





జ్యోతిరావు ఫూలే నీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,

చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటదన్నారు. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.. సమయానికి తినాలన్నారు. ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలని మంత్రి సూచించారు

అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నామన్నారు.

వారి ఆలోచన విధానం ముందుకు తీసుకోవాలని మంత్రి ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. అధికారులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలు ... అంతరార్థాలు

**నానా శ్రాంతాయ శ్రీరస్తి రోహిత శుశ్రుమ పాపో నృషద్వరో జన ఇంద్ర ఇచ్చరతః బాగా చరైవేతి**

భారతీయ జీవనవిధానంలో తీర్థయాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ఐతరేయ బ్రాహ్మణంలో హరిశ్చంద్రుని పుత్రుడైన రోహితునికి అతని గురువులైన పర్వత, నారదులు ఈ శ్లోకాన్ని ఉపదేశించారు. 'ఓ రోహిత! అన్ని విధాలా కష్టపడిన వానికే సంపదలు వశమౌతాయి. ఏ పనీ చేయకుండా కాలం గడిపే వ్యక్తి దోషిగా మిగిలిపోతాడు. లోకసంచారం చేసేవారికి ఇంద్రుడే మిత్రుడౌతాడు. అందుకని లోకంలో సంచరించు." అని చెప్పారు.

ఏకాంతంలో అతిథితో సంభాషిస్తున్న రామునికి దుర్వాసమహర్షి వచ్చాడని అనుమతి లేకుండా వచ్చి తెలియజేసిన లక్ష్మణునికి రాజధర్మముల ననుసరించి దేశబహిష్కారశిక్ష విధించాడు రాముడు. లక్ష్మణుడు తీర్థయాత్రలో తన శేషజీవితాన్ని గడిపాడు. అదే విధంగా ద్రౌపదితో ఏకాంతంలో ఉన్న ధర్మరాజుకు ఏకాంత భంగంచేసిన అర్జునుడు ఒక సంవత్సరకాలం నిషేధాన్ని పొంది తీర్థయాత్రలో కాలం గడిపి అపారమైన అనుభవాన్ని, ఎన్నో విశిష్ట శక్తులను సంపాదించారని మహాభారతం చెబుతున్నది. పాండవులు 12 సంవత్సరాల వనవాసకాలంలో ఎన్నో ఆశ్రమాలను దర్శించారు. ఎన్నో పవిత్ర నదీక్షేత్రాలను చూశారు. వారు ఆ సమయంలో పొందిన అనుభవాలు, జ్ఞానం, శక్తి అనంతం.

తీర్థ శబ్దానికి శాస్త్రం, యజ్ఞం, పుణ్యక్షేత్రం,



రాజనీతి ఉపాయం, ఉపాధ్యాయుడు, ఋషులు సేవించిన నదీ, తటాకాదులు, అవతారం, మంత్రి, వేదములు, అగ్ని హోత్రం ఇలా అనేక అర్థాలున్నాయి. పండితుల్ని సేవించి అరుదైన శాస్త్రాలను తెలుసుకోవటానికి, యజ్ఞాలను చూడటానికి, (యజ్ఞాల వల్ల వర్షాలు పడతాయి. కనుక యజ్ఞసంస్కృతిని ప్రోత్సహించడం కోసం), పుణ్యక్షేత్రాలను దర్శించి పునీతులు కావడం కోసం, ప్రజాహితం కోసం రాజనీతి ఉపాయాలను సంపాదించటం కోసం, గొప్ప గురువులు తారసిల్లితే వారి అనుగ్రహంతో మంచి ఆశీస్సులను పొందటం కోసం, వివిధ దేవతామూర్తులను వీక్షించడం కోసం, వేద విద్యను రక్షించడం కోసం ... తీర్థయాత్రలు చేయాలన్నమాట.

ధర్మశాస్త్రంలో చెప్పిన విధంగా తీర్థాలు జంగమ, స్థావర, మానసములని మూడు రకాలు. మహా పురుషులు, ఆచారపరాయణులు కదిలే తీర్థములట. అందుకని వీరిని జంగమ తీర్థములు అంటారు. వారి మాటలు వింటే చాలు విన్నవారికి జీవితం, మనస్సు, బుద్ధి పవిత్రతని పొందుతాయట. ఇక మానసిక తీర్థములు అంటే సత్యం, క్షమ, ఇంద్రియనిగ్రహం, సర్వభూతదయ, అంతటా ఋజుప్రవర్తన కలిగి ఉండటం, దానం, దమము, సంతోషం, బ్రహ్మచర్యం, అందరితో మధురంగా మాట్లాడటం, జ్ఞానం, ధృతి, పుణ్యం... అని బ్రహ్మాండ పురాణంలో చెప్పారు. వీటివల్ల మనస్సు శుద్ధమౌతుంది. ఇక భౌమతీర్థాలు.. నదులు, ప్రాచీనమైన చెరువులు, పుణ్యక్షేత్రాలు, ప్రాచీన దేవాలయాలు వంటివి.

మహాపురుషులను చూడటం కోసం, పైన చెప్పిన సద్గుణాలను అలవర్చుకోవాలని, దివ్య ప్రాంతాల్లో ఆ క్షేత్ర మహత్యాన్ని అనుభవించటానికి తీర్థయాత్రలు చేయాలి. ఏ వ్యక్తి అయినా ఉన్నత సంస్కారాలను పొందాలనుకున్నా, తాను చేసిన పాపాలు పోవాలనుకున్నా, మహాపురుష సందర్శనం కావాలనుకున్నా, తటాకాదులలో స్నానం చేయటం వల్ల వివిధ ఓషధీ వనాలమీదుగా ప్రవహించే వాటి ప్రభావం వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలన్నా, మంచి బుద్ధి వికాసం కావాలన్నా తీర్థయాత్రలు ఉపయోగపడతాయి.



ఈ ప్రపంచంలో 'మతం' అనేదే లేని చోటు ఒకటి ఉండేది. అది వేద కాలపు భారత(ప్ర)దేశం. 'భా' అంటే 'కాంతి' లేదా 'ప్రకాశం' అనీ, 'రత' అంటే 'అంకితమైన', 'ఆసక్తి కల' అనీ అర్థాలు. భగవంతుడు కాంతి రూపుడు. భారతం' అంటే 'భగవంతుడికి అంకితమైనది' లేదా 'భగవంతుడిపై ఆసక్తి కలది' అని భావం. అలాంటి భారతదేశంలో మతం లేని భగవత్ చింతన మాత్రమే ఉండేది. అది వేద ప్రతిపాదితం. వేదంలో మతం లేదు. మతం లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించేవారు. మహర్షుల ఉపదేశాలూ, సందేశాలూ, పరిశీలనలూ, ప్రతిపాదనలూ వేదం అయినాయి.

# వేదంలోకి వెళ్దాం

### మొదట మూడు! తరువాత నాలుగు!!

'వేదం' అంటే విద్య లేదా జ్ఞానం అని అర్థాలు. తొలి దశలో వేదం ఒకటే. ఆపై మూడు విభాగాలై 'త్రయీ విద్య' అయింది. 'ఋక్', 'యజుర్', 'సామ' అని ఆ విభాగాలకు పేర్లు. మహాభారత కాలానికి కూడా వేదం త్రయీ విద్య గానే ఉండేది. అటు తరువాత 'అథర్వ' అన్న మరొకదానితో వేదం నాలుగు విభాగాలు లేదా శాఖలయింది. వేదం అన్నది నైతిక మార్గదర్శకాల, కర్మ కాండల, ప్రవర్తనా సూత్రాల క్రోడీకరణ కూడా! దైనందిన జీవనానికీ, ఆధ్యాత్మిక అభ్యాసానికీ మహర్షులు పలువురి సమష్టి ప్రయత్నమే వేద సంపుటి. 'వేద యతి యతో ధర్మాధర్మ ఇతి వేదః' ధర్మా ధర్మాలను తెలియజేసేది వేదం.

### మంత్రాలు... బ్రాహ్మణాలు... ఆరణ్యకాలు... ఉపనిషత్తులు!

వేదం నాలుగు భాగాలుగా ఉంటుంది. మంత్రం, బ్రాహ్మణం, ఆరణ్యకం, ఉపనిషత్ అనేవి. మంత్ర భాగాన్ని 'సంహిత' అని కూడా అంటారు. ఈ సంహితలు అయిదు. అవి ఋక్ సంహిత, కృష్ణ యజుస్సంహిత, శుక్ల యజుస్సంహిత, సామ యజుస్సంహిత, అథర్వ సంహిత. ఇక, బ్రాహ్మణాలు అయిదు. అవి ఐతరేయ బ్రాహ్మణం, తైత్తిరీయ బ్రాహ్మణం, శతపథ బ్రాహ్మణం, షడ్వింశ బ్రాహ్మణం, గోపథ బ్రాహ్మణం. మంత్రం అన్నదానికి పలు అర్థాలున్నాయి. యజ్ఞం చేసే వాళ్లు పలికే శబ్ద సమూహం మంత్రాలే. మంత్రాలను 'ఋక్, యజుస్, సామ'లని అన్నారు. ఋక్‌లు అంటే స్తుతులు, దైవ ప్రార్థనలు. వీటిని 'సూక్తాలు' అనీ అన్నారు. వేద సాహిత్యమంతా మంత్రాలే. మంత్రం లేదా సంహిత భాగానికి వివరణలు బ్రాహ్మణాలు. యజ్ఞాలను నిర్వహించే తీరును బ్రాహ్మణాలు వివరిస్తాయి.

ఋక్‌లు, బ్రాహ్మణాలు కర్మకాండకు సంబంధించినవి. మంత్రం, బ్రాహ్మణ శాఖల తరువాత ఆరణ్యకాలు ఉంటాయి. ఆరణ్యకాలు రెండు మాత్రమే కనిపిస్తున్నాయి. అవి ఐతరేయారణ్యకం, తైత్తరీయారణ్యకం. ఆరణ్యకాలు వైరాగ్యాన్ని ఉపదేశిస్తాయి. వానప్రస్థాశ్రమంలో అరణ్యాలలో అధ్యయనం చెయ్యడం వల్ల అవి 'అరణ్యకాలు' అని అనిపించుకున్నాయి. చివరి సమన్వయం (సింథసిస్) ఉపనిషత్తులలో తెలుస్తుంది. ఉపనిషత్తులు ఆధ్యాత్మికత వైపు నడిపిస్తాయి. అందుకనే వాటిని 'బ్రహ్మకాండ' అని అన్నారు. ఉపనిషత్తులు 108 కనిపిస్తున్నా పది ఉపనిషత్తులు మాత్రమే మౌలికమైనవి, ముఖ్యమైనవి. ఆది శంకరాచార్యులు దశోపనిషత్తులకు మాత్రమే భాష్యాలు రాశారు. అవి ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరి, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యకాలు. ఇవన్నీ కలుపుకొంటేనే వేద వాఙ్మయం.

### ఏనాటిది ఈ వేదం?

వేదానికి మూలం, కాలం ఇప్పటి వరకూ సరిగ్గా తెలియరాలేదు. అనుకోవడాలూ, అభిప్రాయపడడాలూ, వాదోపవాదాలూ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కానీ వేదం జీవనది అయి భారతం నుంచి ప్రపంచంలోకి ప్రవహించింది. జీసస్‌కు పదిహేడు శతాబ్దాల ముందే వేదం అరేబియాకు చేరింది. హీబ్రూ భాషలో ఉన్న పాత టెస్టమెంట్‌లో వేద సాహిత్యపు శైలీ, భావాలూ ఉన్నాయని విన్సెంట్ ఎ. స్మిత్ అనే పరిశీలకుడు తెలియజేస్తున్నాడు. వేదాన్ని దృష్టిలో పెట్టుకుని మహమ్మద్ నబికి కన్నా ముందు ఇప్పటికి 2,400 ఏళ్లకు పూర్వం జీవించిన అరబ్బీ కవి, దార్శనికుడు లబీబ్ ఇలా అన్నాడు "ఓ ఆశీర్వదించబడిన హిందూ భూమీ, నువ్వు గౌరవించతగిన దానివి. ఎందుకంటే నీలో భగవంతుడు తన నిజమైన జ్ఞానాన్ని ప్రకటించాడు". విశ్వ గ్రంథ భాండాగారంలో ప్రథమ గ్రంథం 'వేదం' అని పరిశీలకులు నిర్ధారించిన దాన్ని మనం గుర్తుంచుకోవాలి.



### ఆధునిక భావాలెన్నో!

వేదంలోని మొదటి అక్షరం 'అ'. భారత భూమిపై వెలసి నెలకొన్న తాత్త్విక, సాత్త్విక రచనలకన్నిటికీ వేదమే అధారం. 'ఫిలాసఫీ' అని మనం ఆ రచనల్ని అనకూడదు. 'వాస్తవిక విద్యను దర్శించడంలో హేతువునూ, తార్కికతనూ ఉపయోగించడం 'ఫిలాసఫీ' అవుతుంది. కానీ మనవి వేద జనిత రచనలు కనుక అవి ఫిలాసఫీ అవవు.

'వసుధైక కుటుంబకం' (భూమి ఒక చిన్న కుటుంబం) అన్న విశ్వభావన ప్రపంచ వాఙ్మయంలో తొలిసారి వెలువడింది వేదం నుంచే. శక్తి కేంద్రాల వంటి పలు దేవతలు వేదంలో కనిపిస్తున్నా 'పరమ పురుషుడు ఒక్కడే' (తస్మాత్సర్వైరపి పరమేశ్వర ఏవ హూయతే!) అని వేదం తొలిసారిగా మానవాళికి తెలియజేసింది.

'ఎవరైతే అన్ని ప్రాణులనూ తమలో చూస్తారో, అన్ని ప్రాణులలోనూ తమను చూస్తారో అటువంటి వారికి రోత లేదా విద్వేషం కలగదు' (యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి, సర్వ భూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే) అని మానవజాతికి తొలిసారి చెప్పి సర్వ జీవ సామరస్యాన్ని నిర్దేశించింది వేదమే. ఎన్నో సార్వకాలిక, సార్వజనీన సత్యాలు వేదం నుంచి పుట్టి ప్రపంచమంతా వ్యాపించాయి.

'సంఘాన్ని ప్రేమించు గౌరవించు, ఆకలి చేత పీడించబడిన వాళ్లను రక్షించు' అని వేదం మానవాళికి నేర్పింది. వర్ణ, లింగ వివక్షలు లేని సమాజాన్ని వేదం నిర్దేశించింది. వేదంలో ఒక వధువు, వరుడితో "నేను ఋక్ (సాహిత్యం), నువ్వు సామం (గానం)" అని అంటుంది. స్త్రీపురుషుల సంబంధం ఎలా ఉండాలో ఇక్కడ చెప్పింది వేదం. మరో చోట ఓ స్త్రీ "నేను శిరస్సును, నేను జెండా(పతాకం)ను, నేను నిప్పుల మాటలు పలుకుతాను. నా భర్త నన్ను అనుసరించనీ!" అంటుంది. ఇక్కడ స్త్రీ స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం, స్త్రీ స్వాభిమానం వ్యక్తమవుతున్నాయి.

'ఓ నమ్మకమా! మాకు నమ్మకాన్నివ్వు, భయం నుంచి విముక్తి నివ్వు, అంతులేని సంపదలకు మమల్ని అధిపతుల్ని చెయ్యి, శ్రేష్ఠమైన జ్ఞానాన్ని ప్రసాదించు' అని మనతో పరమాత్మను అడిగిస్తోంది వేదం. అమెరికా దేశపు తత్త్వవేత్త ఆర్.డబ్ల్యూ. ఎమస్న్ (ఎమర్సన్ కాదు) "వేదంలోని భావం ఉష్ణంపై కాంతిలా ఉన్నతమైనది" అని అన్నాడు. "పరమాత్మ మనల్ని రక్షించాలి, మాకు పోషణనివ్వాలి, మాకు విద్యలలో సామర్థ్యం కలగాలి, తేజస్వులైన మాకు బ్రహ్మవిద్య అవగతం కావాలి, మాలో మాకు విద్వేషాలు కలగకుండా ఉండాలి" (ఓం సహనా వవతు సహనౌ భునక్తు, సహవీర్యమ్/ కరవావహై, తేజస్వీ నావధీ తమస్తు మా విద్విషా వ హై) అని వేదం మన చేత ప్రార్థన చేయిస్తూంటుంది.

**వేదాన్ని 'శ్రుతి' అని కూడా అంటారు. మనకు తెలుసు గానానికి శ్రుతి ఉంటుందని. గానం శ్రుతిలోనే ఉండాలి. మన జీవన గానాలు శ్రుతిలోనే సాగాలి. మనం శ్రుతిలో కలవాలి. వేదాలలోకి వెళదాం. సత్యాలను ఆస్వాదిద్దాం.**

దైవం Daivamm digital

# అన్నదాత అవధూత!

"పేదవాడి ఆకలి తీర్చడం, లేనివాడి కడుపు నింపడం... ఇదే నిజమైన మాధవ సేవ!" అని బోధించిన అవధూత కాశిరెడ్డి నాయన. కష్టాలు తీర్చే పెన్నిధిగా ఎందరికో ఆరాధ్యుడైన ఆధ్యాత్మిక గురువు. సామాన్యులను ఆదుకోవడం కోసం జీవితాంతం పాటు పడిన మహనీయునిగా ప్రసిద్ధి చెందిన కాశిరెడ్డి నాయన అసలుపేరు మున్నల్లి కాశిరెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం బెడుసుపల్లిలో సుబ్బారెడ్డి, కాశమ్మ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు.

ఒకవైపు ఆటపాటలూ, మరోవైపు ఆధ్యాత్మిక చింతనతో ఆయన బాల్యం గడిచింది. పదహారేళ్ళ వయసులో చదువు చాలించి, వ్యవసాయ పనులు చేపట్టారు. ఒకసారి వేపచెట్టు కింద కాశిరెడ్డి కూర్చొని ఉండగా, ఆయనకు అంతర్వాణి దిశా నిర్దేశం జరిగింది. సొంత ఊరు నుంచి ప్రకాశం జిల్లా వెలుగొండ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ అతిరాచ గురవయ్య స్వామిలో ఆయనకు సద్గురు సాక్షాత్కారం అయింది. గురవయ్య స్వామి శిష్యరికంలో మంత్రోపదేశం పొందారు. తన గమ్యమేమిటో అవగతం అయింది. గురువు సూచన మేరకు తీర్థయాత్రలు ప్రారంభించారు. కన్యాకుమారి మొదలు కాశీ వరకూ దేశంలో కాశిరెడ్డి దర్శించని క్షేత్రం లేదు. కాశీలో మూడేళ్ళు గడిపారు.



గరుడాద్రి వద్ద పన్నెండేళ్ళు తపస్సు చేశారు. తరువాత పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ అన్న దానం, గోసేవ, ఆలయాల జీర్ణోద్ధరణలపై విస్తృతంగా ప్రచారం చేశారు.

### అన్నాన్ని పంచుకోవాలి!

"అమ్మా.. ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టండి. శక్తి లేకపోతే గంజి పోయండి. పది మంది అన్నం ఒక్కరు తినకూడదు. నలుగురికి సరిపోయే అన్నం పది మంది పంచుకోవాలి!" అని కాశినాయన బోధించేవారు. నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో ఎందరినో ఆదుకున్నారు. నీడనిచ్చారు. ఆకలి తీర్చారు. కష్టాలలో తోడూనీడగా నిలిచారు. భక్తులు ఆయనను తండ్రిగా భావించేవారు. కాశిరెడ్డి నాయన అని ఆప్యాయంగా పిలుచుకొనేవారు. కాశిరెడ్డి నాయన ఎన్నో ఆలయాలను పునరుద్ధరించారు. నెల్లూరు జిల్లాలోని క్రీ.శ 1406 నాటి ఘటిక సిద్ధేశ్వరాలయం 1974లో ఆయన చేతుల మీదుగా పూర్వ వైభవం సంతరించుకుంది. కాశి నాయన 1995 డిసెంబర్ 6న పరమపదించారు.

### వందకుపైగా ఆశ్రమాలు

కాశిరెడ్డి నాయన సమాధి ఉన్న కడప జిల్లా నరసాపురం మండలంలోని జ్యోతి క్షేత్రం నిత్యం భక్తులతో సందడిగా ఉంటుంది. ఇది కడప జిల్లా ఆళ్ళగడ్డకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ నిరంతర అన్నదాన యజ్ఞం కొనసాగుతూ ఉంటుంది. ఏ సమయంలో వెళ్ళినా ఆదరించి, అన్నం పెట్టడం దీని విశిష్టత. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా భక్తులు ఇక్కడకు వస్తూ ఉంటారు.

నరసాపురం మండలం పేరును 'కాశినాయన మండలం'గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చింది. కాశినాయన పేరిట రాయలసీమ ప్రాంతంలో వందకు పైగా ఆశ్రమాలు నడుస్తున్నాయి. అన్నదానంతో పాటు గోసంరక్షణకు కూడా ఇవి పాటుపడుతున్నాయి. వీటిలో తిరునాళ్ళతిప్ప ఆశ్రమం ఒకటి. ఇది అనేక ఆలయాల సముదాయంతో, పవిత్ర క్షేత్రంగా రూపుదిద్దుకుంటోంది. అలాగే, మహారాష్ట్రలోని షిరిడి నుంచి నాగర్‌సోల్ వచ్చే దారిలో, కర్నూలు, కడప, ప్రకాశం, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో ఎన్నో దేవాలయాలు, ఆశ్రమాలు అన్నార్తులను ఆదుకుంటున్నాయి.

# విద్యతో చతుర్విధ పురుషార్థాలు..

**సృష్టిలో ప్రతి ప్రకృతి శక్తినీ దేవతగా భావించడం భారతీయ సంప్రదాయంలో విశిష్టత. మన జీవితంలో అత్యవసరమైన ధనం మన దృష్టిలో వట్టి రూపాయి కాదు. సాక్షాత్తూ లక్ష్మీదేవి. అలాగే జ్ఞానాన్నిచ్చే విద్య కేవలం చదువు కాదు. సాక్షాత్తూ సరస్వతీ దేవి. అటువంటి సరస్వతీదేవిని బమ్మెర పోతన తన భాగవతంలో విశేషంగా ప్రార్థించాడు. ఆ పద్యం భారతీయ విద్యావ్యవస్థ మొత్తాన్నీ ప్రతిబింబిస్తుంది.**

**'క్షోణితలంబు నెన్నుదురు సోకగ**
**మ్రొక్కినుతింతు సైకత**
**శ్రోణికి చంచరీకచయ సుందరవేణికి, రక్షితామర**
**శ్రేణికి తోయజాతభవ చిత్త వశీకరణైక వాణికిన్**
**వాణికి, అక్షదామశుక వారిజ పుస్తక రమ్య పాణికిన్"**



ఈ పద్యం చివరిపాదంలో సరస్వతీదేవి చేతుల్లో జపమాల (అక్షదామం), చిలుక (శుకం), పద్మం (వారిజం), పుస్తకం ఉంటాయని వర్ణించాడు. మనం ఇప్పుడు చూస్తున్న సరస్వతి చిత్రంలో జపమాల, పుస్తకం ఉండి మరో రెండు చేతుల్తో వీణవాయిస్తూ ఉంటుంది. పోతన ఈ మూర్తినే వర్ణించి ఉంటే వీణ ఎందుకకు వదిలేస్తాడు? పైగా చేతుల్లో లేని పద్మాన్ని, చిలుకను, చేతుల్లోనే ఉన్నట్లుగా ఎందుకు వర్ణిస్తాడు? అంటే మనం చూస్తున్న సరస్వతీమూర్తి.. పోతన వర్ణించిన మూర్తి వేరని అర్థమవుతోంది కదా! అయితే వీణ లేకుండా అక్షదామ శుకవారిజ పుస్తకాలు చతుర్భుజాల్లో ధరించిన ఈ మూర్తి ఎవరు? పోతన వర్ణించింది 'శారదామూర్తి' అని, ఆవిడ వైదిక విద్యలకు అధిదేవత అని.. మనం చూస్తున్న సరస్వతీ మూర్తి లౌకిక విద్యలకు అధిదేవత అని వేదవిద్యలోను, సంస్కృత సాహిత్యంలోనూ నిష్ణాతులైన పెద్దల అభిప్రాయం. శృంగేరీ శారదాపీఠం వారు ప్రకటించిన శారదామూర్తి ఇందుకు సమర్థన. ఆ తల్లి చేతుల్లో ఈ నాలూగూ ఉంటాయి. వీణ ఉండదు.

కాబట్టి, పోతన ప్రార్థించిన వాణి లలితాదేవి యొక్క జ్ఞానస్వరూపంగా భావించే 'శారదాదేవి' అని బోధపడుతుంది. భారతీయ జీవన విధానంలో ధర్మ, అర్థ, కామ, మోక్షాల సాధనే జీవిత లక్ష్యంగా భావిస్తారు. విద్య ద్వారా ఈ చతుర్విధ పురుషార్థాలను సాధించడమే లక్ష్యమని 'శారదామూర్తి' చేతుల్లోని నాలుగు ప్రతీకలు సూచిస్తున్నాయి. అమ్మవారి చేతుల్లోని పుస్తకం ధర్మానికి ప్రతీక. పద్మం అర్థానికి ప్రతీక. లక్ష్మీదేవి పుట్టింది దాని నుండే కదా! ఇక, మన్మథుడి వాహనమైన చిలుక.. కామ పురుషార్థానికి ప్రతీక. నాలుగోచేతిలోని జపమాల మోక్షానికి ప్రతీక. జపతపాల ద్వారానే కదా సిద్ధిపొందేది! విద్య ద్వారా ఈ నాలుగు పురుషార్థాలనూ సాధించాలని.. అప్పుడే మనిషికి భవబంధాల నుంచి విముక్తి అని తెలియజేయడం కోసమే విద్యాదేవత తన చేతుల్లో ఆ నాలుగు వస్తువులనూ ధరించిందని గ్రహించవచ్చు. 'సావిద్యా యా విముక్తయే' అని గదా ఆర్యోక్తి!!



## ఓటీటీలో కిరణ్ అబ్బవరం క

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడని తెలిసిందే. 1970 ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీని థియేటర్లలో మిస్సయిన వారి కోసం డిజిటల్ ఎంట్రీ అప్‌డేట్ వచ్చేసింది. ప్రస్తుతం క పాపులర్ ఓటీటీ ప్లాట్‌పాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు క డాల్బీ విజన్‌లో సందడి చేస్తుండటం విశేషం. ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తొలి సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది క. ఇంకేంటి మరి డాల్బీ విజన్‌లో మీరూ చూసేయండి. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.



# పారడైజ్‌తో ప్రేక్షకుల ముందుకు నాని

### మోహన్‌బాబు, నానిల మధ్య రసవత్తర సన్నివేశాలు

సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న2. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. త్వరలోనే నాని సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మరో పాపులర్ తెలుగు యాక్టర్ కీ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఎవరా నటుడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మోహన్ బాబు-నాని పోరు ఎలా ఉండబోతున్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. భారీ స్థాయిలో రాబోతున్న ఈ సినిమా హీరోయిన్, ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# తలైవా బర్త్‌డే గిఫ్ట్...

### - జైలర్-2 షూటింగ్ షురూ..!

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్- కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబోలో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ జైలర్ 2 కూడా వస్తుందని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఆసక్తికర వార్త ఒకటి తెరపకి వచ్చింది. సీక్వెల్ షూటింగ్‌కు అంతా రెడీ అయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం జైలర్ 2 ప్రోమో షూట్‌ను డిసెంబర్ 5న జరుపనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమోతోపాటు కూలీ న్యూ లుక్ పోస్టర్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఇదే నిజమైతే అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పొచ్చు. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని ఇప్పటికే నెల్సన్ దిలీప్ కుమార్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు.

మరి వీరంతా సీక్వెల్‌లో కూడా ఉంటారా..? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. రజినీ కాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న కూలీ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# అఖిల్ వివాహం ఎప్పుడో చెప్పేసిన నాగార్జున

యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో ఈనెల 26న ఘనంగా జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో అక్కినేని అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇప్పుడు వీరి వివాహం ఎప్పుడు ఉంటుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం శోభితతో డిసెంబర్ 4వ తేదీన అంగరంగ వైభవంగా జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అఖిల్, నాగ చైతన్య పెళ్లిళ్లు ఒకేసారి చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై నాగార్జున తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఇద్దరి వివాహాలకు కొంత సమయం ఉంటుందని స్పష్టం చేశారు. అఖిల్ వివాహం వచ్చే ఏడాది ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'అఖిల్ విషయంలో నేను చాలా సంతోషంగా ఉన్నాను. అతనికి కాబోయే భార్య జైనబ్ ఒక మంచి, అందమైన అమ్మాయి. వారు ఇద్దరూ తమ జీవితాలను కలిసి గడపాలని నిర్ణయించుకున్నారు. అందుకు మేమంతా సంతోషిస్తున్నాం. వీరి వివాహం 2025లో జరుగుతుంది' అని ఓ ఇంటర్వ్యూలో నాగార్జున వివరించారు.



# ధనుష్, ఐశ్వర్యలకు విడాకులు మంజూరు

తమిళ స్టార్ హీరో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్‌కు విడాకులు మంజూరయ్యాయి. ఈ జంటకు చెన్నై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ధనుష్-ఐశ్వర్య జంట తాము విడిపోతున్నట్లు 2022 జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ క్రమంలో విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా గతవారం కోర్టుకు హాజరయ్యారు. తాము కలిసి ఉండాలనుకోవడం లేదని.. విడిపోవాలనే నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు.

ఇరువురి వాదనలు విన్న కోర్టు తుది విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. తాజాగా ఇద్దరికీ విడాకులు మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది.

సూపర్ స్టార్ రజనీకాంత్ పెద్దకుమార్తె అయిన ఐశ్వర్య.. 2004 నవంబర్ 18న ధనుష్‌ను వివాహం చేసుకుంది. వీరికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. గత రెండేళ్లుగా వీరిద్దరూ విడివిడిగా జీవిస్తున్నారు. డివోర్స్ ప్రకటన తర్వాత ఈ జంట వారి కుమారుల పాఠశాల కార్యక్రమాలలో కనిపించారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలూ ఐశ్వర్య వద్దే ఉంటున్నారు. అప్పుడప్పుడు తండ్రి ధనుష్ వద్దకు వెళ్లి వస్తున్నట్లు తమిళ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.



# ఆ ట్యాగ్ ఇచ్చింది మీరే..!

### బన్నీ సంచలన కామెంట్స్

'పుష్ప-2 ది రూల్' మూవీ ప్రమోషన్స్ యమా జోరుగా సాగుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూసేందుకు అంతా సిద్ధమవ్వండి అంటూ చిత్రయూనిట్ సైతం చెబుతోంది. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవడమే కాకుండా.. మరిన్ని అవార్డులను తెచ్చిపెడు తుందని అంతా భావిస్తున్నారు. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మాతలు. డిసెంబరు 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఇప్పటికే బీహార్‌లోని పాట్నాలో జరిగిన 'పుష్ప-2' ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలవగా.. చెన్నయ్‌లో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు మేకర్స్. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఐకాన్ స్టార్ కోసం ఈ వేడుకకు భారీగా జనాలు తరలి రావడం విశేషం. ఇక ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. థ్యాంక్యూ కేరళ. మీ అడాప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేను. గత 20 ఏళ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. నా సినిమా కోసం మీరు మూడేళ్లుగా వెయిట్ చేస్తున్నారని తెలుసు.



# మిస్ అవుతున్నా : రష్మీక

పుష్ప-2' షూటింగ్‌ను గత సోమవారం రోజున ముగించిన విషయం తెలిసిందే. దాదాపు రెండు సంవత్సరాలుగా సాగిన షూటింగ్‌కు ఆ రోజు గుమ్మడికాయ కొట్టేశారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ తాలూకు జ్ఞాపకాలను తలచుకొని ఉద్వేగానికి గురైంది కథానాయిక రష్మిక మందన్న. షూటింగ్ చివరి రోజు ఇక తాను సెట్‌లోకి రాలేనని తెలిసి ఎమోషనల్‌గా ఫీలయ్యానని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొంది. 'నవంబర్ 25 నా జీవితంలో భావోద్వేగభరిత మైన రోజు. షూటింగ్ చివరి రోజు అని తెలిసి చాలా బాధపడ్డాను. ఆఖరి రోజు ఓ స్పెషల్‌సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. గత ఐదేళ్లుగా ఈ టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా కాబట్టి అది సెట్‌లాగా అనిపించలేదు. అది నా ఇల్లులా మారింది. అప్పటివరకు సినిమా కోసం పడిన కష్టం, షూట్ సమయంలోని ఎన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. షూటింగ్ పూర్తయిందనే సంతోషం ఓ వైపు, సెట్‌ను విడిచిపోతున్నానే బాధ మరో వైపు..ఇలా ఎన్నో భావోద్వేగాలతో నా మనసు నిండిపోయింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com